# రాయచోటిలో మెగా మార్ట్‌లు ఏర్పాటు హర్షణీయం

**- విశాల్ మెగామార్ట్ ప్రారంభంలో కలెక్టర్ గిరీషా, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డిలు**



రాయచోటి, మార్చి 29ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి వాణిజ్య మెగా మార్ట్‌లు ఏర్పాటవుచుండడం హర్షణీయమని జిల్లా కలెక్టర్ గిరిషా పిఎస్, శాసన సభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డిలు తెలిపారు. బుధవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణం మాసాపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన విశాల్ మెగా మార్ట్ ప్రారంభంలో జిల్లా గిరిషా పిఎస్‌తో కలిసి శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డిలు పాల్గొన్నారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి మన్ననలును పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ ఫయాజ్ బాషా, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 30 మార్చి 2023




IVలో

ఐఎన్‌టీఎస్‌ఓ ఒలింపియాడ్ అలిండియా దేశవ్యాప్తంగా నిర్వహించిన పరీక్షా ఫలితాల్లో విజయకేతనం ఎగుర వేసిన చైతన్య స్కూల్ విద్యార్థులు

# నేటినుంచి కోదండరాముని బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**వేగవంతంగా ఏర్పాట్లు చేస్తున్న టిటిడి - ఎప్రిల్ 5 న కల్యాణానికి ముఖ్యమంత్రి రాక**

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు - విద్యుత్ దీపాలతో ధగధగలాడుతున్న కోదండరామాలయం**

**ఒంటిమిట్టకు వచ్చిన ఆద్యాత్మిక శోభ-రామనామంలో మార్మోగుతున్న ఏకశిలానగరం**







ఒంటిమిట్టమార్చి29ప్రభాతవార్త: రెండో ఆయెద్యాగా పేరుగాంచిన ఒంటిమిట్టకుఆద్యాత్మింక శోబ వచ్చింది. శ్రీరామనవమివిచ్చందంటే ఏకశిలా నగరం విద్యుత్ కాంతులతో మెరుసిపోతుంది. ఈనెల 30నుంచి శ్రీరానవమి వేడుకలు ప్రారంభమవుతున్నయి. దీంతో ఒంటిమిట్టనుసర్వాంగ సుందరంగా ఆలంకరించారు. ఆలయ పరసరాలలో వివిధ రకాలబ్రహ్మోత్సవ కటౌంట్‌లు, విద్యుత్ దీపాలు, వివిద రకాల ముగ్గులు,చలువ పందిళ్ళు ఏర్పటు చేశారు.గురువారం నుంచి శ్రీరామనవి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు టిటిడి ఆధికారులు ఆన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఎర్పాటు చేశారు. వేసవి కాలం కావడంతో క్యూలైన్‌లలో భక్తులు ఇబ్బందిలు పడకుండ కూలర్‌లను ఏర్పాటు చేశారు. ఆలయంలో జర్మన్ షెడ్‌లు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎక్కడా ఎండ తగలకుండా చలువ పందిళ్ళు వేశారు. ఈనెల 30వతేదీనుంచి వచ్చేనెల 9వతేదీ వరకు ఉత్సవాలు ఘనగా నిర్వహించనున్నరు. ఈనెల 30వతేదీన తెల్లవారుజామునే సుప్రబాతం, ఆలయ శుద్ధి, వ్యాసాభిషేకం ఉంటుంది. ఉదయం 6గంటలకు ఆలంకరణ ఆరాదన,ఆర్చక కార్యక్రమాలు వుంటాయి. ఉదయ ం 10గంటలకు శ్రీరామనవమి ఆస్దానం స్నపన తిరుమంజనం వుంటుంది. సాయంత్రం ఆంకురార్పణ వుంటుంది. రాత్రి ఏకాంత సేవ వుంటుంది. 31 వతేదీన ఉదయ ం పూజలు లుంటాయి.ఉదయ ం 8గంటలకు ద్వాజారోహణము కార్యక్ర మం వుంటుంది. సాయంత్రం 4 గంటలకు పోతన జయంతి, కవి సమ్మేళనము వుంటుంది. రాత్రి కోదండరాముడు శేష వాహనంపై ఊరేగుతారు.ఆనంతరం ఏకాంత సేవ వుంటుంది. ఏప్రిల్ 1 వతేదీన ఉదయం పూజలు, ఉదయం 8 గంటలకు వేణుగా నాలంకారంలో భక్తులకు శ్రీరాముడుదర్శనం ఇస్తారు.సాయంత్రం ఉజల్‌సేవ వుంటుంది. రాత్రి హంసవాహన సేవ వుంటుంది.2 వతేదీన ఉదయం 8గంటలకువటపత్రాసాయి ఆలంకారంలో భక్తులకు దర్శనం, తరువాత స్నపన తిరుమంజనం, సాయంత్రం ఉంజల్‌సేవ, రాత్రికి సింహావాహన సేవ ఉంటుంది. 3 వతేదీన ఉదయం నవనీత కృష్ణా లంకారంలో భక్తులకు దర్శనం,రాత్రికి హనుమంతు సేవ వుంటుంది. 4వ తేదీన ఉదయం మెహినీ ఆలంకారంలో శ్రీరాముడు దర్శనం, రాత్రికి గరుడసేవ ఉంటుంది.5 వతేదీన ఉదయం శివధను ర్బాలంకారంలో భక్తులు దర్శనం. సాయంత్రం కాంతకోరిక కార్యక్ర మం, ఎదుర్కోలు ఉత్సవం రాత్రి 8 గంటలకు సీతారాముల కల్యా ణం ఆత్యంత వైభవంగా జరగనుంది. ఈ కాల్యానానికి రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మెహన్‌రెడ్డి విచ్చేస్తున్నారు. కల్యాణం ఆనంతరం సీతారాముల గజ వాహనంపై ఊరేగుతారు. 6వతేదీన ఉదయ ం 10గంటలకు రథోత్సవం వుంటుంది. 7వతేదీ ఉదయ ం కళీయమర్ద నాంలకరంలో భక్తులకుదర్శనం, రాత్రికి ఆశ్వవాహన ం వుంటుంది. 8వతేదీ ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజారోహణం వుంటుంది. 9వతేదీన ఉదయ ం ప్రత్యేక పూజలు, సాయంత్రం పుష్పయాగం, రాత్రికి ఏకాంత సేవ వుంటుంది. దీంతో శ్రీరామ నవమి వేడుకలు ముగుస్తాయి.

**విద్యుత్ కాంతులతో దగధగ లాడుతున్న కోదండరామాలయం**

కోదండరాముని వార్షిక బ్రహ్మోత్సవాల సందర్బంగా ఆలయం, ఆలయ పరిసరాలు విద్యుత్ కాంతులతో ధగదగలాడుతుంది. ఎటు చూచినాఆలయం విద్యుత్ కాంతులతో మెరిసిపోతుంది. ఆలాగే



వివిద రకాల పూలతో ఆలయన్ని ఆలంకరించారు. బెంగుళూరు, చెన్నై తదితర ప్రాంతాలనుంచి వివిద రకాల పూలను తెప్పించారు. ఆలయం రంగ మంటపాన్ని పూలతో ఆలకరించారు. ఆలయం మద్య రంగం ఆంతా పూలతో ఆలంకరించారు. ఆలయంలోప ల బాగం కూడా విద్యుత్‌దీపాలలతో కలకల లాడుతుంది.వివిద రకాల పూలతో శ్రీరాముడు,హనుమంతుని బొమ్మలను ఏర్పాటు చేశారు. వీటినిఆలయం తూర్పు ద్వారాలో ఆమర్చారు.ఇవి భక్తులను ఎంతగానో ఆకుట్టుకుంటూన్నయి.ఆలయం తూర్పు ద్వారంలో వివిద రకాల విద్యుత బల్బులతో, పూలతో సర్వాంగ సుందరంగా ఆలంకరించారు. ఒంటిమిట్ట మాడ వీదుల్లోస్వర్గమే దిగి వచ్చిందా ఆనే విధంగా మాడ వీదులు వున్నాయి. గురువారం శ్రీరామ నవమికి ఆలయం ముస్తాబైనది. శ్రీరామనవమి నాడు ఆలయనికి ప్రముఖ రాజకీయ నాయకులు, ఆధికారులు తరలిరానున్నారు. గురువారం రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. శ్రీరామనవమి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా టిటిడి ఆదికారులు, జిల్లా ఆధికారులు తగిన ఏర్పాటు చేశారు.

# మహిళాభ్యున్నతే జగనన్న ప్రభుత్వ లక్ష్యం

**తమ కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలి : కలెక్టర్ గిరీషా పి.ఎస్.**

**వైఎస్ఆర్ ఆసరాతో మహిళల స్వావలంబన, సాధికారత సాధ్యం : ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి**



రాయచోటి, మార్చి 29 ప్రభాతవార్త : మహిళలకు ఆర్థిక సాధికారత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గిరీషా పి.ఎస్ సూచించారు. బుధవారం రాయచోటి పట్టణం మార్కెట్ ఉర్దూ పాఠశాలలో గాలివీడు రోడ్డు, భట్టు స్ట్రీట్, వాల్మీకి స్ట్రీట్, పాత రాయచోటి, బ్రాహ్మణ స్ట్రీట్ సచివాలయాల పరిధిలోని స్వయం సహాయక సంఘాలతో జరిగిన మూడవవిడత వైఎస్ఆర్ ఆసరా సదస్సులో కలెక్టర్ గిరీషా పి.ఎస్, శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త మరియు ప్రభుత్వ విప్, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డిలు కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరీషా పి.ఎస్‌లి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఆర్థిక సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అమ్మఒడి నుంచి వైయస్సార్ చేయూత, వైయస్సార్ ఆసరా, ఇంటి స్థలం వరకు మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. ఏ పథకం ప్రవేశపెట్టిన అక్కచెల్లెమ్మలు బాగుండాలని ఉద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని పథకాలు మహిళలు పేరిట ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సహాయంతో చిన్న వ్యాపారం ప్రారంభించి కుటుంబానికి ఆదరణంగా ఉండాలని సూచించారు. మహిళలు ఆర్థిక వ్యాపారవేత్తలుగా తయారు కావాలన్నారు. తమ కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. అలాగే శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త మరియు ప్రభుత్వ విప్, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ (మిగతా IIవ పేజీలో)

# లేఅవుట్‌ల ముసుగులో చెరువు కాలువల స్వాహా

**ముడుపులు అందటమే కారణమంటున్న మండల ప్రజలు**



చెరువు కాలువను పూడ్చిన రియల్ ఎస్టేటర్లు

చిట్వేలి, మార్చి 29 ప్రభాతవార్త చిట్వేలి గ్రామ పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోంది. సెంటు విలువ సుమారు 10 లక్షల నుంచి 15 లక్షల మేర పలకడమే ఇందుకు నిదర్శనం. దీంతో చుట్టూరు పట్టణవాసుల సైతం పెద్ద పెద్ద కార్లు వేసుకొని చిట్వేలికి సమీపంలో చక్కర్లు కొడుతున్నారు. ఇదిలా ఉంటే స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద లోపల ఉన్న తమ భూమికి లేఅవుట్‌లు వేసుకొని కోట్లు గడించే ప్రయత్నంలో చెర్లోపల్లె చెరువు నుంచి చుట్టూర గ్రామాలకు నీరు వెళ్లే మార్గమైన పెద్దపాటి వంకను తలపించే కాలువను రాత్రికి రాత్రే మూసివేసి ఎంచక్కా తమ పనులను చక్కదిద్దుకొంటున్నారు. కొందరు రియల్ ఎస్టేట్‌లు కాగా రోడ్ల భవనాలుశాఖ, జలవనరులశాఖ, రెవెన్యూశాఖ మూడు శాఖల పరిధిలో ఈ కాలువ అంశం ఉన్నప్పటికి ఏఒక్కరు అటువైపు కన్నెత్తి చూడడం కాని, మూసివేతను ఆపివేయడం కాని చేయకపోవడం మండల ప్రజల్లో చర్చణీయాంశంగా మారింది. దీనంతటికి అధికారులకు ముడుపులు అందటమే అన్నమాట చక్కర్లు కొడుతూ ఉంది. ఇదివరకే అంబేద్కర్ సర్కిల్ వద్ద ఎవరికివారు ఇంటినిర్మాణ యజమానులు ఉన్న కాలువను మూసివేసి తమ పనులు చక్కదిద్దుకున్నప్పటికి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ప్రస్తుతం జరుగుతున్న అక్రమాలను ఆపకపోవడం అతిపెద్ద ప్రశ్నార్థం. ఇకనైనా జిల్లాస్థాయి అధికారులు చర్యలు తీసుకొని భవిష్యత్తు తరాలకు అవసరమైన చెరువు కాలువ పూడ్చివేతను వెంటనే ఆపాల్సిందిగా మండల ప్రజల కోరుతున్నారు.

# రాష్ట్రంలో మహిళాభివృద్ధే

# ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ ధ్యేయం

**పట్టణలోని పలు ప్రాంతాలకు సంబంధించి 9290 మంది లబ్ధిదారులకు రూ.7,35,000 వైఎస్ఆర్ ఆసరా**

**మంజూరు ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాష**



కడప, మార్చి 29 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళా పక్షపాతిగా అన్ని సంక్షేమ పథకాలను మహిళలకు అందించడం జరుగుతోందని... తద్వారా రాష్ట్రంలో మహిళాభివృద్ధి ఈ ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ బాషా పేర్కొన్నారు. బుధవారం స్థానిక బళ్లారి రోడ్డు నందు గల ఆయేషా స్కూల్ వెనుకవైపు ఉన్న మైదానంలో నగరపాలక సంస్థ, మెప్మా వారి ఆధ్వర్యంలో 3వ విడత లివైయస్సార్ ఆసరాలి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు యస్ బి అంజాద్ బాషా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ....రాష్ట్రంలో మహిళాభివృద్దే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ధ్యేయంగా కడప నగర పట్టణ లోని మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో పలు ప్రాంతాలకు సంబంధించి ... "వై.యస్.ఆర్ ఆసరా" కార్యక్రమాన్ని మూడవ సంవత్సరం కూడా మీ చల్లని ఆశీస్సులతో ఈ రోజు పొదుపు సంఘాల ఖాతాలలో 9290 మంది లబ్ధిదారులకు రూ.7 కోట్ల, 71 లక్షల, 35 వేలు జమ చేయడం జరుగుతున్నందుకు నేను ఎంతగానో సంతోషిస్తూ అక్క చెల్లెమ్మలందరికి హృదయపూర్వక అభినందనలు తెలుపుకొనుచున్నానని అన్నారు. కడప నగరానికి సంబంధించి సంవత్సరానికి రూ 33 కోట్లు అందించడం జరిగిందని, ఈ మూడవ విడతలో కూడా రూ.33 కోట్లు అందించడం జరుగుతోందని చెప్పారు. ఈ మూడు సంవత్సరాలకు గాను కడప నగరానికి సుమారు 100 కోట్ల రూపాయలు జగనన్న వైయస్సార్ ఆసరా పథకం కింద అందించడం జరిగిందని చెప్పారు. గత ప్రభుత్వం రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి, రుణాలు కట్టొద్దని పిలుపునిచ్చి తరువాత మోసం చేసిన పరిస్థితులలో, మహిళలు ఆ ఋణాలు కట్టలేక చివరకు వడ్డీ కూడా చెల్లించలేక, రుణభారం తడిసి మోపెడు అయ్యి అక్క చెల్లెమ్మలు రుణాలు కట్టలేని దయనీయమైన పరిస్థితుల లోకి నెట్టబడ్డారని అన్నారు. దీని వల్ల మహిళా సంఘాలు చిన్నాభిన్నం అయ్యి, "ఎ" గ్రేడ్ లో ఉన్న సంఘాలు కూడా "సి". "డి" గ్రేడ్ లోకి పడిపోడం జరిగిందన్నారు. స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళల ఆర్థిక ఇబ్బందులను ఎన్నికల ముందు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 3,648 కిలోమీటర్ల పాదయాత్ర" లో తన కళ్లారా చూసి, చలించి ఎన్నికల రోజు వరకు అక్కచెల్లెమ్మలకు ఉన్న పొదుపు సంఘాల బ్యాంకు ఋణాల మొత్తం సొమ్మును ఎస్.ఎల్.బి.సి. వారి తుది జాబితా ప్రకారం 7.98 లక్షల మహిళా సంఘాలలోని 78.94 లక్షల అక్క చెల్లెమ్మలకు ఉన్న అప్పు నిల్వ రూ. 25, 571 కోట్లను 4 దసాలుగా నేరుగా పొదుపు సంఘాల ఖాతాల ద్వారా అందిస్తానని నిర్ణయం తీసుకొని, దీనిని మన ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "నవరత్నాలు" లో చేర్చడం జరిగగిందని, అంతే కాకుండా 2016 లో రద్దు అయిన సున్నా వడ్డీ పథకాన్ని మళ్ళీ పునరుద్ధరించడం జరిగినదని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోక్ లో చెప్పిన విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి "ఎన్నికల రోజు వరకు అక్క చెల్లెమ్మలకు ఉన్న పొదుపు సంఘాల రుణాల మొత్తం సొమ్మును 4 దఫాలుగా నేరుగా వారి చేతికే అందిస్తాం" అనంతరం కార్పొరేటర్లు అక్బర్ అలీ, షేక్ మహమ్మద్ షఫీ, అజమతుల్లా ఖాన్, బసవ రాజు, చెన్నయ్య, జహీర్, కమల్ బాషా, ఆరీపుల్లా, నాయకులు నరపురెడ్డి సుబ్బారెడ్డి, నాయకురాళ్ళ టి.వి.సుబ్బమ్మ, పత్తి రాజేశ్వరి ప్రసంగించారు. తదనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ బాషా చేతులమీదుగా మెగా చెక్కను మహిళాల బ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ ఇబ్రహీం మియా, వైకాపా నాయకులు ఎన్ ఆర్ ఐ తోట కృష్ణ, సుబాన్ బాషా, ఇతర కార్పొరేటర్లు, మహిళా నాయకురాళ్లు, కో ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు, లబ్ది పొందిన మహిళలు, సి ఎం ఎం హరిప్రసాద్ రెడ్డి, సి వోలు తదితరులు పాల్గొన్నారు.

# ఎసిబికి పట్టుబడిన అవినీతి విఆర్ఓ

**లంచం ఇవ్వలేమన్నా బలత్కారమే విఆర్ఓ లక్ష్యం అంటున్న బాధితుడు**





పట్టుబడిన నగదు, ఎసిబి అధికారులకు పట్టుబడిన విఆర్ఓ

రైల్వేకోడూరు రూరల్, మార్చి 29 ప్రభాతవార్త రైల్వేకోడూరు పట్టణంలోని ఆర్ఎస్‌రోడ్డులోని ఎల్ఐసి ఆఫీసు వద్ద బుధవారం మధ్యాహ్నం విఆర్ఓ లంచం 20 వేలు తీసుకొంటూ రెడ్‌హ్యాండెడ్‌గా ఎసిబి అధికారులు పట్టుకొన్న విషయం వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా ఎసిబి డిఎస్‌పి కంజాక్షన్ వివరాల మేరకు రైల్వేకోడూరు మండలంలోని ఓబనపల్లెకు చెందిన కస్తూరి ఓబయ్యనాయుడు అనే కాంట్రాక్టర్ గత 3 సంవత్సరాల క్రితం కాంట్రాక్టర్ పనులు చేసి అందుకు సంబంధించిన ఆయకట్టు రైతుల వివరాలను తెలపాలని సంబంధిత ఇరిగేషన్ డిఇ ద్వారా విఆర్ఓకు విజ్ఞప్తి చేయగా ఆ విఆర్ఓ ప్రతినిత్యం ఏదోక సాకు చెప్పి దాదాపు ఒక సంవత్సరం తిప్పాడని అందుకు సంబంధిత కాంట్రాక్టర్ ఓబయ్యనాయుడుకు ఓపిక లేక సంబంధిత విఆర్ఓ ఏసుదాసును పూర్తిస్థాయిలో మీ అసలు విషయం చెప్పండి అని విఆర్ఓను కోరగా ఆ విఆర్ఓ ఆ వివరాలకు దాదాపు 50 వేల రూపాయలు ఇస్తే ఇవ్వగలనని లేకుంటే ఇవ్వలేనని మోరం చేశారని ఆయన తెలిపాడు. అదేవిధంగా విఆర్ఓకు 50 వేలు తాను ఇవ్వలేనని, కేవలం 20 వేలు ఇవ్వగలనని చెప్పడం, అటు తర్వాత కాంట్రాక్టర్ సంబంధిత ఆన్‌లైన్ ద్వారా ఎసిబి అధికారులను సంప్రదించగా ఎట్టకేలకు బుధవారం మధ్యాహ్నం రైల్వేకోడూరు పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డులోని ఎల్ఐసి ఆఫీసు బిల్డింగ్ పక్కన విఆర్ఓ ఏసుదాసుకు 20 వేల నగదు ఇవ్వగా అటు పిమ్మటే ఎదురుగా ఉన్న ఎసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా విఆర్ఓ యేసుదాసును పట్టుకొని అక్కడే తనవద్ద ఉన్న భూసంబంధిత పత్రాలను సీజ్ చేసి పట్టణంలోని తహశిల్దారు కార్యాలయానికి వచ్చి పంచనామా నిర్వహించి ఎట్టకేలకు విఆర్ఓ యేసుదాసును అవినీతి కేసులో అరెస్ట్ చేసినట్లు డిఎస్‌పి కంజాక్షన్, సిఐలు ఎల్లమరాజు, కృష్ణమోహన్, మహ్మద్‌అలీ పాల్గొని తహశిల్దారు కార్యాలయం నందు విచారణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**ఎసిబి అధికారులు రాకతో బెంబేలెత్తిన ప్రభుత్వ కార్యాలయ అధికారులు**

రైల్వేకోడూరు పట్టణంలోని బుధవారం సాయంత్రం ఎసిబి అధికారులు సంబంధిత తహశిల్దారు కార్యాలయంలోని ఓబనపల్లెకు చెందిన విఆర్ఓ యేసుదాసును రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని అవినీతి కేసులో అరెస్ట్ చేయగా సమాచారం తెలుసుకొన్న రైల్వేకోడూరు పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న కొంతమంది అవినీతి అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అదే సందర్భంలో అరగంట లోపుల కార్యాలయాల నుండి ఎటు వెళ్లారో ఎవరికి అర్థం కాని పరిస్థితి ఎదురైంది. ఇటీవల కాలంలో రైల్వేకోడూరులోని ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం లేనిదే అధికారులు పనిచేయడంలేదని విమర్శలు ఎన్నో ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చేయి తడిపే పనిని మానుకోవాలని బాధితులు పేర్కొంటున్నారు.

# బిల్లులు చెల్లింపుల్లో జాప్యం

**స్వపక్షంలోనే విపక్షంగా మారిన సభ్యులు - సమావేశాలలో నిలదీస్తున్న పరిస్థితి**

**ఆలస్యమైతే ధ్వజమెత్తేందుకు సిద్ధమవుతున్న కౌన్సిలర్లు - నాణ్యత ఉన్న వాటికి బిల్లులు చెల్లించండి**

**మొరపెట్టుకుంటున్న కాంట్రాక్టర్లు**




బద్వేలు, మార్చి 29 ప్రభాతవార్త : బద్వేలు మున్సిపాలిటీలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న కాంట్రాక్ట్ బిల్లుల చెల్లింపు వ్యవహారంలో స్వపక్షంలో ఉన్న సభ్యులే విపక్షంగా మారి ధ్వజమెత్తే పరిస్థితి ఏర్పడుతుంది. కోట్ల రూపాయలకు పనులు చేసినా బిల్లులు చెల్లింపు జాప్యం జరుగుతుండడంతో కాంట్రాక్టర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలస్యమయ్యే కొద్దీ కాంట్రాక్టర్లు, కౌన్సిలర్లు ధ్వజమెత్తేందుకు సిద్ధమవుతున్నారు. ప్రధానంగా మున్సిపాలిటీలో రూ.130 కోట్ల పనులకు టెండర్లు జరగగా వాటిలో రూ.40 కోట్లు పైగా పనులు జరిగినప్పటికీ వీటిని ఆయా వార్డులలో ఉండే కౌన్సిలర్లు, ఇన్‌ఛార్జ్‌లు మాత్రమే పనులు చేశారు. ఇదిలా ఉంటే కొంత మంది బయటి వ్యక్తులు పని చేయడం జరిగింది. దాదాపుగా రూ.40 కోట్లు పైగా బిల్లులు రావలసి ఉండగా రోజు రోజుకూ జాప వ్యం కావడానికి కారణాలు తెలుసుకుంటున్న కాంట్రాక్టర్లు, కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మా బిల్లులు చెల్లించండి, లేకపోతే పరిస్థితులు తారుమారవుతాయని చెబుతున్నారు. ప్రదానంగా పనులలో నాణ్యత లోపించడం వలనే అధికారులు బిల్లులు నిలిపివేశారని చెబుతున్నప్పటికీ వాటిని మరళా కోర్ చేపట్టి బిల్లులు చెల్లించాలని, అప్పుడు వాటి పరిశీలన ఆధారంగా బిల్లులు చెల్లింపు జాప్యం కాకుండా చూడాలని కోరుతున్నప్పటికీ ఆలస్యమవుతుండడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొదట జరిగిన కోర్‌లో పూర్తిగా నాణ్యత లోపించింది. ఈ మధ్య రెండో సారి కోర్ నిర్వహించారు. వీటి ఆధారంగా బిల్లులు చెల్లింపు జరుగుతుందని చెప్పుకొస్తున్నారు. పనులు చేపట్టి నెలలు గడుస్తున్నా బిల్లులు రాకపోవడంతో ఒక కాంట్రాక్టర్ తన ఇంటిని అమ్ముకొని వడ్డీలు కట్టలేక ఇబ్బందిపడిన సంఘటనలు ఇటీవల చూశాం. అలాగే మరో కాంట్రాక్టర్ బిల్లులు చెల్లింపు ఆలస్యమవుతుండడంతో హార్ట్‌ఎటాక్ వచ్చిందని సమాచారం. ఒక్కొక్క కౌన్సిలర్ స్థోమతకు మించి పనులు చేయించడం జరిగింది. బిల్లులు త్వరగా వస్తాయని, 10 రూపాయలు సంపాదించాలని వేగంగా పనులు చేపట్టినప్పటికీ జాప్యం కావడంతో పూర్తిగా డీలా పడ్డారు. మున్సిపల్ ఛైర్మెన్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమావేశాలలో స్వపక్షంలో ఉండే కౌన్సిలర్లే విపక్షంగా మారి బిల్లులు పై రచ్చ రచ్చ చేస్తున్నారు. ఒకవేళ ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహిస్తే అక్కడక్కడా బిల్లులు జాప్యంపైనే చర్చ సాగుతుంది. ఇలా గత కొద్ది నెలలుగా బద్వేలులో జరుగుతున్న వ్యవహార తీరుపై అధి నాయకుడు డి.సి.గోవిందరెడ్డి మౌనంగా ఉండడం వలన పనులు చేపట్టిన కౌన్సిలర్లు, ఇన్‌ఛార్జ్‌లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. త్వరగా బిల్లులు చెల్లింపు జరగకపోతే పరిస్థితులు ఎలా ఉంటాయో చెప్పలేమని, తెచ్చిన డబ్బులకు వడ్డీలు కట్టలేక సతమతమవుతున్నట్లు కౌన్సిలర్లు చెప్పలేక చెబుతున్నారు. ఏది ఏమైనా రూ.130 కోట్లు నిధులు బద్వేలుకు వరం అనుకున్నా బిల్లులు చెల్లింపు శాపంగా మారిందని పలువురిలో చర్చనీయాంశంగా మారింది.

# పారిశ్రామిక రంగ అభివృద్ధితోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధ్యం

**జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటి సమావేశంలో కలెక్టర్ విజయ్ రామరాజు**

**81 యూనిట్లకు రూ. 9.47 కోట్ల మేర రాయితీలు మంజూరు**



కడప, మార్చి 29 ప్రభాతవార్త : పారిశ్రామిక రంగ అభివృద్ధి తోనే.. జిల్లా ఆర్థిక పురోభివృద్ధి సాధ్యం అవుతుందని అందుకోసం పటిష్టమైన చర్యలు చేపట్టాలని.. డిఐఈపిసి సభ్యులను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జిల్లా పరిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమావేశం జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తోపాటు.. కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పరిశ్రమలే జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అని.. ఆ దిశగా జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక నూతన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా పరిశ్రమల శాఖ అధికారులు, బ్యాంకు అధికారులు దృష్టి సారించాలన్నారు. పరిశ్రమల స్థాపన వల్ల వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభించడంతో పాటు.. జిల్లా ఆర్థిక ప్రగతి కూడా మెరుగుపడుతుందన్నారు. పారిశ్రామిక అభివృద్ధి పాలసీ (ఐ.డి.పి.) 2015-20, 2020-23 లను అనుసరించి జిల్లాలో అన్ని సెక్టార్లలోని మొత్తం 81 యూనిట్లకు గాను.. రూ.9.47 కోట్ల రాయితీ మొత్తం విడుదలకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మి సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సమావేశంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ శ్రీనివాస మూర్తి, డీపీఓ ప్రభాకర్ రెడ్డి, డిప్యూటీ చీఫ్/ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ డిపార్ట్మెంట్ కృష్ణ మూర్తి, లీడ్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ దుర్గాప్రసాద్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ జావిద్ భాష, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్, లేబర్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముద్దనూరులో టిడిపి ఆవిర్భావ దినోత్సవం

ముద్దనూరు మార్చి 29, ప్రభాతవార్త



పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం జరిగింది.మాజీ ఎమ్మెల్సీ దేవి గుడి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం ఇక్కడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ సంద ర్భంగా మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన కేవలం 9 నెలలకే అధికారాన్ని సాధించడం జరిగిందన్నారు.ప్రజలను దేవుళ్ళుగా భావించి సేవలను అందించారన్నారు. ముద్దనూరు మండలంలోని అనేక గ్రామాల నుంచి ప్రముఖ టిడిపి నాయకులు, కార్యకర్తలు ఇక్కడికి విచ్చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిరుపేదల ఆశాజ్యోతి తెదేపా

బి.కొత్తకోట, మార్చి 29, ప్రభాతవార్త:



రాష్ట్రంలో నాడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేటికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో పేద ప్రజల ఆశాజ్యోతిగా నిలిచిందని ఆ పార్టీ నాయకులు కొనియాడారు. టీడీపీ పోల్ కోఆర్డినేటర్ కుడుము శ్రీనివాసులు, టీడీపీ మండల కన్వీనర్ నారాయణ స్వామిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఎన్టీ ఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వీట్లు పంచిపెట్టి ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్య దర్శి కుమార్, సుకుమార్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మస్తాన్, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ బంగారు వెంకటరమణ, మాజీ ఉపసర్పంచ్ రియాజ్ అలీఖాన్, షమీ వుల్లా, బీరంగి ఆనంద్, గట్టు భాస్కర్‌రెడ్డి, అంతరప్ప నాయుడు, బండి రమణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్థులు ఆరోగ్య సూత్రాలు పాటించాలి

ములకల చెరువు, మార్చి 29, ప్రభాతవార్త:



మండలంలో క్షయవ్యాధితో బాధపడుతున్న వ్యాధిగ్రస్థులకు ముల కల చెరువు పీహెచ్‌సీలో బుధవారం క్షయ వ్యాధి గ్రస్థులకు పోషకాహారం అందించారు. ఆసుపత్రి సిబ్బంది సహకారంతో డాక్టర్లు జాహ్నవిరెడ్డి, రేషులు క్షయ వ్యాధితో బాధపడుతున్న 15 మంది రోగులకు పోషకాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగులు ఆరోగ్య సూత్రాలు పాటించి త్వరగా వ్యాధి బారి నుంచి బయట పడాలన్నారు. కార్యక్రమంలో టీబీ సూపర్ వైజర్ రామకృష్ణ, సీహెచ్ షకీలాబేగం, ఎంపీహెచ్‌ఓ రమణయ్య, రెడ్డప్ప, ఏఎన్ఎం గీతా భావని పాల్గొన్నారు.

## మామిడి తోటలు పరిశీలించిన శాస్త్రవేత్తలు

మైదుకూరు మార్చి 29, ప్రభాతవార్త



అట్లూరు మండలం బాలిరెడ్డి బావి గ్రామంలో మామిడి పంటలను బుధవారము కెవికె వనిపెంట శాస్త్రవేత్తలు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి శాస్త్రవేత్త డా.ఎన్. విద్యారాణి మాట్లాడుతూ మామిడిలో కాండము తొలుచు పురుగు, ఆకు జల్లెడ గూడు పురుగు కొమ్మ ఎండు తెగులు సమస్యలను గుర్తించామన్నారు. వీటి నివారణకు థయామీథ క్యామ్ 1.0గ్రామ్ లీటర్ నీటికి ఎమామెక్టిన్ బెంజోమేట్ 0.4గ్రాములు లీటర్ నీటికి కంపానియన్ 1.0గ్రాములు లీటర్ నీటికి చెట్టు మొత్తం తడిచే విధంగా పిచికారీ చేయవలసినదిగా చూచించారు. కాండము తొలుచు పురుగు నివారణకు క్లోరో పైరిఫాస్ కాండంలోకి ఇంజక్షన్ చేయడం మోనోక్రోటోపాస్ 5.0 లీటరుకు దూదితో ముంచి కాండంలో ఏర్పడిన రంధ్రాలతో చొప్పించడం ద్వారా సమస్య తీవ్రతను అరికట్ట వచ్చునన్నారు. కార్యక్రమంలో ఉద్యాన శాస్త్రవేత్త డా.ఎస్. ఫిరోజ్ హుస్సేన్ పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మైదుకూరు మార్చి 29, ప్రభాతవార్త



మైదుకూరు టౌన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మైదుకూరు టిడిపి ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మైదుకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు దాసరి బాబు, టిడిపి రాష్ట్ర వ్యవసాయ సంగం ఉపాధ్యక్షుడు ధన పాల జగన్, స్థానిక ముఖ్య టిడిపి నాయకులు కార్యకర్తలు 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మైదుకూరు టీడీపీ పట్టణాధ్యక్షుడు దాసరి బాబు, దువ్వూరు మండల టిడిపి అధ్యక్షుడు రమణారెడ్డి,'తెదేపా పట్టణ ఉపాధ్యక్షుడు యాపరాల లక్ష్మీ నారాయణ, బి.ఎన్. శ్రీనివాసులు,క్లస్టర్ ఇంఛార్జి పాశం మారుతి,మైనార్టీ పట్టణ అధ్యక్షుడు పాల మాబు, తెదేపా నాయకులు పార్లమెంట్ కార్యదర్శి షరీఫ్, రఫీ తెలుగుయువత పట్టణ అధ్యక్షులు ప్రసాద్, 5వార్డు కౌన్సిలర్ ఖాదర్ బాషా అమర్నాథ్ పాల్గొన్నారు.

## తెలుగువారి ఆత్మీయుడు నందమూరి రామారావు

లక్కిరెడ్డిపల్లె, మార్చి 29, ప్రభాతవార్త:



తెలుగు వారి ఆత్మీయుడు నందమూరి తారక రామారావు అని మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాలాడి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక మూడు రోడ్ల కూడలిలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారందరూ గర్వించదగ్గ పార్టీ తెదేపా అని కొనియాడారు. కార్యక్రమంలో విశ్రాంత ఎస్ఈ నాగేంద్రరెడ్డి, సర్పంచ్‌లు కేశవయ్య, లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్‌లు ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, వాసుదేవుడు, రవిరెడ్డి, షఫీ నాయక్, చంద్రాయుడు, తెలుగుయువత అధ్యక్షుడు దర్మారెడ్డి, అజ్మతుల్లా, ఎం.బాషా, బోనాల ధనరెడ్డి, శేఖర్, నాయకులు, కార్యకర్తలు, ఆర్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే ప్రజా సంక్షేమం

కడప వైద్యవిభాగం, మార్చి 29, ప్రభాతవార్త:



తెదేపాతోనే అన్ని వర్గాల ప్రజల సంక్షేమం సాధ్యమవుతుందని టీడీపీ నేతలు పేర్కొన్నారు. తెదేపా 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని టీడీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరి, సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి, 49వ డివిజన్ కార్పొరేటర్ ఉమా, ఆలంఖాన్‌పల్లె సహకార పర్మిట్ సంఘం మాజీ అధ్యక్షుడు మన్‌మోహన్‌రెడ్డి, ఉపాధి హామీ పథకం డైరెక్టర్ పీరయ్య, బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్, కడప పార్లమెంటు కార్యదర్శి కొమ్మలపాటి సురేష్, బీసీ నాయకులు ఆవుల వెంకటేష్, బెస్త సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు మానా చంద్రశేఖర్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి గద్దం శ్రీను, టీఎన్టీయూసీ నాయకుడు శీను, పాల కొండ్రాయ స్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ ఓబుల్‌రెడ్డి, మాజీ నగర అధ్యక్షుడు జిలానీ బాషా, మహిళా నేతలు రామలక్షుమ్మ, స్వర్ణలత, మీనాక్షిపాల్గొన్నారు.

## పెండ్లిమర్రిలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

పెండ్లిమర్రి, మార్చి 29, ప్రభాతవార్త:



టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి ఆదేశానుసారం పెండ్లిమర్రి మండలంలో బుధవారం తెదేపా ఆవిర్భావ దినోత్సవం మండల అధ్యక్షులు సంగటి గంగిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ జెండా ఎగురవేసివేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అన్నమయ్య, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చంద్ర ఓబుల్‌రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి చంద్రాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు రామగంగిరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకట సుబ్బయ్య, సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, రామనాథరెడ్డి, రఘు, నాగ సుబ్బయ్య, విష్ణురాజు, శివారెడ్డి, గోవిందురెడ్డి, గంగులయ్య, రామకృష్ణ, చంటి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే మంచి ఆరోగ్యం

జమ్మలమడుగు, మార్చి 29, ప్రభాతవార్త:



పౌష్టికాహారంతోనే మంచి ఆరోగ్యం సాధ్యమవుతుందని జమ్మలమడుగు ఐసీడీఎస్ సీడీపీవో రాజేశ్వరి తెలిపారు. పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రం-1లో బుధవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీ పీవో రాజేశ్వరి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పలు అంశాలపై సూచనలు చేశారు. అనంతరం మహిళల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అంది స్తున్న పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్లు సౌజన్య, సైరా భాను, జమ్మలమడుగు సెక్టార్‌లోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశా వర్కర్లు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## పవన్ స్కూల్లో ఫేర్వెల్ డే

కడప ఎడ్యుకేషన్, మార్చి 29, ప్రభాతవార్త:



కడప నగరంలోని అక్కాయపల్లిలో ఉన్న పవన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 30 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ డేను ఉల్లాసభరితంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ లెక్కల జమాల్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాపించిన 30 సంవత్సరాల నుంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థిని విద్యార్థులను అక్షర సైనికులుగా తీర్చిదిద్దడం తమ వంతు కృషిగా భావించామని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో ఉన్నత స్థాయికి చేరాలంటే ప్రతి క్షణం ఏకాగ్రతతో ప్రణాళికా బద్ధంగా ఏ రోజుకారోజు జరిగిన పాటాలను అభ్య సిస్తేనే విజయం సాధించగలరన్నారు. విద్యార్థులు బాల్యం నుంచే విద్యతో పాటు క్రమశిక్షణ తల్లిదండ్రులపై విధేయత కలిగి ఉండాలని సూచించారు. 2023 సంవత్సరం పదో తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో రాజగోపాల్‌రెడ్డి, ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు కరాటే బెల్టు సర్టిఫికెట్లు

మదనపల్లె, మార్చి 29 ప్రభాతవార్త :



పట్టణంలోని విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో 14మంది విద్యార్థు లకు కరాటే బెల్టు అప్రిషియేషన్స్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు ఈ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి చదువుతో పాటు ఆటపాటల్లో కూడా రాణించాలన్నారు. కరాటే విద్య ఎంతో అవసరమన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు చిన్న వయస్సు నుండే కరాటే శిక్షణ ఇప్పించడం వల్ల ఆరోగ్యం, ఏకాగ్రత, క్రమ శిక్షణ అలవడుతుందన్నారు. గ్రాండు మాస్టర్ డాక్టర్ ఏఆర్.సురేష్ మాట్లా డుతూ కరాటే వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో పాటు ఆత్మసైర్థ్యం, ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వం కలుగుతున్నారు.

## 31న మున్సిపల్ కౌన్సిల్ ఎదుట నిరసనలు

మదనపల్లె, మార్చి 29 ప్రభాతవార్త :

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 31న జరిగే కౌన్సిల్ సమావేశం ఎదుట నిరసన కార్య క్రమాన్ని చేపడుతున్నట్లు వర్కర్స్ యూని యన్ నాయకులు మస్తాన్, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి దేవాలు తెలిపారు. బుధవారం వీరు విలేకర్లతో మాట్లాడుతూ మున్సిపాలిటిలో 20 సంవత్సరాలు గా పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సొంతింటి కళ కలగానే మిగిలి పోయిం దన్నారు. మూడేళ్ళుగా ఇంటిస్థలాల కోసం ఎంపి,ఎమ్మెల్యేలకు విన్నవించినా ప్రయోజనం లేకపోయిందన్నారు. కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, నాగ రాజు, మధు, శ్రీనివాసులు, లోకేష్, శంకర్‌ప్రసాద్ పాల్గొన్నారు.

## సర్పంచ్‌చే చలివేంద్రాలు ప్రారంభం

మదనపల్లె, మార్చి 29 ప్రభాతవార్త :



రూరల్ మండలంలోని కురవంకలో బుధవారం సర్పంచ్ పసుపులేటి చలపతి చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయం, గ్రామంలోని కూడలి ప్రాంతాల్లో చలివేంద్రాలను ప్రారంభిం చడం జరిగిందన్నారు. వేసవిలో ఎండలు ఎక్కువగా ఉండడం వల్ల ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాల్లో స్వచ్ఛమైన చల్లటి తాగునీరు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. వేసవి ముగిసే వరకు చలివేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. సచివాల యాలకు వచ్చే ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## టిడిపి 41వ ఆవిర్బావ దినోత్సవం

మదనపల్లె, మార్చి 29 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్బావ దినోత్సవం సందర్భంగా టిడిపి నాయకులు ఎన్‌టిఆర్ సర్కిల్‌లోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ 41ఏళ్ళలో 22ఏళ్ళు అధికారంలో ఉండి రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. ఎన్‌టిఆర్ తరువాత టిడిపిని నారా చంద్రబాబునాయుడు ప్రజల్లోకి తీసుకెళ్ళి 14ఏళ్ళ పాటు ముఖ్యమంత్రిగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ఏ.మస్తాన్, పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్, రాటకొండ మధుబాబు, నాయకులు దొరస్వామినాయుడు, నీలకంఠ, మోడెం సిద్దప్ప, గుత్తికొండ త్యాగరాజు, సురేంద్రయాదవ్ పాల్గొన్నారు.

## సుభద్రకు సంగమం ఉగాది పురస్కార గ్రహీత అవార్డు

మదనపల్లె, మార్చి 29 ప్రభాతవార్త :



సమాజ సేవలో చేసిన సేవలను గుర్తించి సంగమం ఉగాది పురస్కారాన్ని బండపల్లె సుబ్రద్రకు అందజేశారు. హైదరాబాద్ సెంట్రల్ కోర్టు నందు ఉగాది పురస్కారాల ప్రధానోత్సవంలో భాగంగా సంజయ్ కిషోర్ అధ్యక్షతన ఈ పురస్కారాలు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పద్మశ్రీ శోభ రాజు, దర్శకులు రేలంగి నరసింహారావు, సినీనటి అన్నపూర్ణ, కోకిల భూదేవి, ప్రముఖ సినీనటుడు బాలాదిత్య, జబర్దస్త్ సునామి సుధాకర్ ప్రముఖులు పాల్గొన్నారు. సుభద్ర మాట్లాడుతూ తాను చేసిన సమాజ సేవలను గుర్తించి ఈ పురస్కారం ఇవ్వడం జరిగిందన్నారు.

## గిరిజనుల హక్కుల పరిరక్షణకు పనిచేయాలి

### ఎస్‌టి కమీషన్ సభ్యులు వాదిత్య శంకర్‌నాయక్

మదనపల్లె, మార్చి 29 ప్రభాతవార్త:



రాజ్యాంగ ప్రకారం గిరిజనులకు వచ్చిన హక్కుల పరిరక్షణకు ప్రభుత్వ అధికారులు పనిచేయాలని ఎస్‌టి కమీషన్ సభ్యుడు వాదిత్య శంకర్‌నాయక్ తెలిపారు. బుధవారం రూరల్ మండలంలోని కోటారిపల్లె గ్రామం తుమ్మలతాండాలో గిరిజనులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను సక్రమంగా అందేలా చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి ఎద్దడిపై ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈని ప్రశ్నించగా ఆయన సమాదానంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి గిరిజన తాండాల్లోనూ సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఉద్యానశాఖ అధికారులు గిరిజన ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ పథకాలపై గిరిజనులపై అవగాహన కల్పించాలన్నారు. తాండాలో అంగన్‌వాడీ సెంటర్ లేదని చెప్పడంతో ఎమ్మెల్యే నవాజ్‌బాషా స్పందించి త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. హౌసింగ్ బిల్లులు, సామాజిక పెన్షన్ల పంపిణీలో సాంకేతిక సమస్యలు చెక్కదిద్ది లబ్దిదారులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ సికె.శ్రీనివాసులు ఎంపిడిఓ తాజ్‌మస్రూన్, ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి, సిడిపిఓ సుజాత, డిటిడబ్ల్యుఓ అబ్జల్, మాజీ కౌన్సిలర్ నాగూనాయక్, మున్నానాయక్, మునీంద్రనాయక్, దివాకర్‌రావు, మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్‌లు కరుణాకర్‌రెడ్డి, రాజేశ్వరీ, నారాయణస్వామి పాల్గొన్నారు.

## వేలంపాటల్లో పంచాయతీకి పెరిగిన ఆదాయం

మదనపల్లి మార్చి 29, ప్రభాతవార్త



వేలంపాటల్లో గ్రామ పంచాయితీకి ఆదాయం పెరిగింది. ముదివేడు గ్రామ పంచాయతీకి చెందిన వారపుసంతను 2023-24కు వేలంపాటలు బుధవారం గ్రామ సచివాలయంలో సర్పంచ్ సెహానాజ్ అధ్యక్షతన వేలం పాటలు నిర్వహించారు. ఈ వేలం పాటల్లో వారపు సంతను రూ.4.2లక్షలు గుట్టమీద సాయిబుల పల్లెకు చెందిన భక్షు దక్కించుకొన్నాడు. గత ఏడాది కంటే రూ.23 వేలు అధనంగా ఆదాయం చేకూరినట్లు గ్రామ సెక్రటరీ రామప్పనాయుడు తెలిపారు. ఈవేలంపాటల్లో ఈఓఆర్‌డి అబ్దుల్ సుఖూర్, ముదివేడు రాయల్స్ బ్రదర్స్ అంజాద్‌ఖాన్, ఫిరోజ్‌ఖాన్, ఎంపిటిసి, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి కేరీర్ ప్లానింగ్ ముఖ్యం

కురబలకోట, మార్చి 29 ప్రభాతవార్త :



ప్రతి విద్యార్థికి కేరీర్ ప్లానింగ్ ముఖ్యమని ముఖ్య అతిధి హాజీజ్ తుమ్మల పల్లె అన్నారు. బుధవారం మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయస్థాయి సాంకేతిక సింపోజియమ్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి బెంగుళూరుకు చెందిన గూగూల్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ హాజీజ్ తుమ్మలపల్లె మాట్లాడుతూ ప్రతి కంప్యూటర్ సబ్జెక్టులో ప్రాముఖ్యత కలిగిన అంశాలను గుర్తించు కోవాలన్నారు. ఏకోర్ సబ్జెక్టులు అనగా పైథాన్ జావా, సిసిప్లెసెప్లెస్‌లను నిర్లక్ష్య చేయకూడదన్నారు. ఐటిసెక్టార్‌లో జరుగుతున్న టెక్నాలజీలపై అవగాహన పెంచుకొని వాటిపై శ్రద్ధచూపి విద్యను అభ్యసించాలన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ సింపోజియమ్‌కు సుమారు 350మంది విద్యార్థులు టెక్ని కల్ పేపర్ ప్రజెంటేషన్‌లో పాల్గొన్నారు. పేపర్ ప్రెజెంటేషన్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశాంపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పిఎస్ఈ డీన్ డాక్టర్ గౌతం చక్రవరి, విభాగాదిపతి డాక్టర్ కల్పన, కన్వీనర్ రమణీకన్ననల్‌లు అభినందించారు.

## టిడిపి ఆవిర్బావ దినోత్సవం

కురబలకోట, మార్చి 29 ప్రభాతవార్త :



మదనపల్లెలోని రాజంపేట పార్లమెంటరీ కార్యాలయంలో బుదవారం టిడిపి ఆవిర్బావ దినోత్సవం రాజంపేట పార్ల మెంటరీ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. మొదట ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ మహిళలకు ఆస్థిలో సమాన హక్కు, బిసిలకు సముచిత స్థానం కల్పించిన ఎన్‌టిఆర్ అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్‌జె.వెంకటేష్, దొర స్వామి నాయుడు, మోడెం సిద్దప్ప పాల్గొన్నారు.

## శ్రీరామనవమికి ఆలయాలు ముస్తాబు

రామసముద్రం, మార్చి 29 ప్రభాతవార్త :



మండలంలోని శ్రీరాముని ఆలయాల్లో విద్యుత్ అలంకరణలు, పచ్చని తోరణాలతో ముస్తాబు చేశారు. మండలంలోని నడింపల్లె పంచాయితీలోని జంగాల పల్లె గ్రామంలో వెలసిని రామాలయంలో విద్యుత్ దీపాలంకరణతో ముస్తాబు చేశారు. గ్రామపెద్దలు, సర్పంచ్ ఆధ్వర్యంలో ఆలయంను గ్రామాన్ని పచ్చతోరణాలు, పలు పూలతో అలంకరణ చేశారు. మండలంలోని పలు గ్రామా ల్లో వెలసిన శ్రీరాముని ఆలయాల ముందు పచ్చని పందిళ్ళు వేసి ముస్తాబు చేశారు.

## పార్టీ కోసం కష్టపడ్డా ఆదుకోవాలని వినతి

రామసముద్రం, మార్చి 29 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి, శ్రమించి పనిచేశానని గుర్తింపు రాకపోగా కష్టకాలంలో ఆదుకునే నాధుడు కరువయ్యారని టిడిపి మండల సీనియర్ నాయకులు రావిళ్ళ జగన్నాధం ఆవేదన చెందుతున్నారు. అహర్నిశలు కష్టపడి పార్టీని అభివృద్ధి పథకంలో నడిపించాను. గుర్తింపు రాకపోయినా భాదగా లేదు. పార్టీ ఆవిర్భవించి 41వసంతాలు గడిచినా సందర్భంలో తిరిగి పార్టీ అధికారంలోకి రావాలని కోరుకొంటున్నట్లు తెలిపారు. అయితే ఇప్పుడు నేను కష్టకాలంలో పడ్డానని పార్టీలో సీనియర్ నాయకులు ఆదుకోవాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల నారాలోకేష్‌బాబు చేపట్టిన యువగళం పాదయాత్రలో లోకేష్ బాబును కలసి తన గోడును వెల్లడించడం జరిగిందన్నారు.

## ఇద్దరి ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, మార్చి 29 ప్రభాతవార్త :

వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్యకు యత్నించారు. మదనపల్లె పట్టణంలోని ప్యారానగర్‌కు చెందిన జిలానీ భార్య రేష్మా కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది బుధవారం నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యకు యత్నించింది. పట్టణంలోని రెడ్డప్పనాయుడు కాలనీకి చెందిన సోమశేఖర్ భార్య శ్రావణి అత్త నిర్మలమ్మ పెట్టే వేధింపులు భరించలేక గుళిక మందుతిని ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన కుటుంబీకులు బాదితులను ఆసుపత్రికి తరలించారు.

## న్యాయవాదుల సంఘం అధ్యక్షులుగా పి.జనార్ధన్‌రెడ్డి

మదనపల్లెక్రైం, మార్చి 29 ప్రభాతవార్త :



పట్టణంలోని బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పి.జనార్థన్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. సంఘం అధ్యక్షులుగా జనార్థన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా టి.వెంకట రమణారెడ్డి, జాయింట్ సెక్రటరీగా సోమశేఖర్, ట్రెజరర్ గా సురనేష్బాబు, లైబ్రరీ సెక్రటరీ ప్రసాద్, ఈసి మెంబ ర్లు, జనరల్ సెక్రటరీ, లేడీ రిప్రసెజెంటీటీవ్‌లో జరిగిన ఎన్ని లక్లో న్యాయవాదులు మనోహర్ సుజాత మెజార్టీతో గెలుపొందారు. వీరికి న్యాయవాది బాలక్రిష్టారెడ్డి, బిల్డింగ్ వర్కర్స్ అధ్యక్షులు జంగాల శ్రీనివాసులు, సెక్రటరీ రెడిసాహెబ్, పట్టణానికి చెందిన పలు వురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, సంఘాలు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## హుండీ ధ్వంసం నగదు చోరీ

మదనపల్లెక్రైం, మార్చి 29 ప్రభాతవార్త :

మదనపల్లె రూరల్ మండలం సిటిఎంలో వెలసిన శ్రీ నలవీర గంగాభవానీ అమ్మవారి అలయంలో గుర్తు తెలియని దుండగులు హుండీ ధ్వంసం చేసి అందులో ఉన్న నగదు చోరీ చేశారు. ఈ సంఘటన బుధవారం ఆలస్యంగా వెలుగుచూసింది. ఆలయం తలుపులు తెరచి ఉంచి హుండిధ్వంసం చేసి ఉండడాన్ని స్థానికులు గుర్తించి ఆలయ కమిటీ సభ్యులకు సమాచారం ఇచ్చారు. సభ్యులు తాలూకా పోలీసులకు అందించారు. సిఐ సత్యనారాయణ ఆలయంకు చేరుకొని హుండీని పరిశీలించి ఘటనపై ఆరా తీశారు. మద్యం సేవించి గుర్తు తెలియని వ్యక్తులు ఆలయం చుట్టూ తిరుగుతున్నారన్న విషయాన్ని స్థానికులు పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. ఇటీవలే అమ్మవారి జాతర నిర్వహించామని ఇందులో భారీగా నగదు ఉంటుందని చోరీకి పాల్పడినట్లు కమిటీ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## మహిళాభ్యున్నతే జగనన్న ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)



మహిళాభ్యున్నతే జగనన్న ప్రభుత్వ ధ్యేయమన్నారు. అక్క చెల్లెమ్మలుకు ఇచ్చిన మాటను జగనన్న నిలబెట్టుకున్నారన్నారు. సీఎం జగనన్న సంక్షేమ క్యాలెండర్ ను ఏర్పాటు చేసి, ఏ పథకాన్నైనా నేరుగా లబ్దిదారులకు అందిస్తున్నారన్నారు. వైఎస్ ఆర్ చేయూత, ఆసరా తదితర ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి 4 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెనల ద్వారా విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. మహిళలకు భద్రతగా దిశ చట్టం, మహిళా పోలీసు స్టేషన్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలును సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. మహిళలకు అన్ని రంగాల్లో 50 శాతం రిజర్వేషన్లును కల్పించిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. ముస్లిం లకు 4 శాతం రిజర్వేషన్లను కల్పించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కే దక్కుతుందన్నారు.

## పిటిఎంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పెద్దతిప్పసముద్రం, మార్చి 29 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ 40 వసంతాలు పూర్తి చేసుకొని నేడు 41వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా మండల కేంద్రమైన పిటిఎం గ్రామంలో స్థానిక బస్టాండ్ వద్ద బుధవారం రోజున టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి తెలుగుదేశం పార్టీని స్థాపించిన కీర్తి. శే.. నటసార్వభౌమ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అక్కడకు చేరిన తెలుగు శ్రేణులు తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి తెలుగుదేశం జిందాబాద్. చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి. జై శంకర్ అన్న. జై జై తెలుగుదేశం అంటు నినాదాలు చేసారు. అనంతరం తెలుగుదేశం నాయకులు మాట్లాతూ ఆంధ్రుల ప్రజల ఆరాధ్య దైవం అని అయన తెలుగుదేశం పార్టీని స్థాపించి పరిపాలనలో ఎలాంటి అవినీతి జరగకుండా గొప్ప మనుసున్న వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ మండల అధ్యక్షులు ఆనంద్ రెడ్డి. మాజీ మార్కెట్ చేర్మెన్ శ్రీనాథ్ రెడ్డి.మాజీ జడ్పీటీసీ ఈశ్వరప్ప.టీడీపీ నాయకులు మస్తాన్. వెంకటరమణ. చంద్ర శేఖర్.పకృద్దీన్.ఆదినారాయణ.రామాంజి..రాఘవ. రాము టీడీపీ కార్యకర్తలు. అభిమానులు పాల్గొన్నారు.

## వేసవిలో ప్రజలు అప్రత్తంగా ఉండాలి

రామాపురం, మార్చి 29ప్రభాతవార్త:

వేసవిలో ఎండలు తీవ్రంగా ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ వైఎస్. సత్యానందం అన్నారు. మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో పోలీసుస్టేషన్ వెనుక భాగమున సుద్దముళ్ల, సూర్యనారాయణపురం, నీలకంఠ్రారావుపేట, గువ్వల చెరువు, చిట్లూరు, తదితర గ్రామ సచివాలయంలో పరిధిలో చలివేంద్రాలను బుధవారం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓబిఆర్డీ వచ్చారని ఎవో శివశంకర్, వైద్యాధికారి వినోద్‌కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు

చిన్నమండెం, మార్చి 29ప్రభాతవార్త:




స్థానిక ఆదర్శ పాఠశాలలో బుధవారం జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో 5వ రోజు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి, ఇంటర్ తరువాత ఎలాంటి నిర్ణీత లక్ష్యాలను ఏర్పర్చుకోవాలి వాటిని ఎలా సాధించాలి, తద్వారా భావిభారత యువత ఏ విధంగా విద్యా, ఉపాధి అవకాశాలను పొందాలన్న అంశంపై పాఠశాలలో ఏర్పాటు చేసిన కెరీర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ సభలో బృంధం వ్యాఖ్యనించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పివో నాగనవీన్ కుమార్, కెరీర్ పా ్లనింగ్ రిసోర్స్ టీమ్ శారద, సుబ్బరాయుడు, శివ, రామరాజు, ఇక్బాల్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి

చిన్నమండెం, మార్చి 29ప్రభాతవార్త:

క్రమశిక్షణ, పట్టుదలతో విద్యనభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయాన్ జ్యువలరీ అధినేత రహ్మతుల్లా కోరారు. మండల కేంద్రంలోని ఉర్దూ ఉన్నత పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని ఆయాన్ జువెలరీ వారు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి లక్ష్యాన్ని ఏర్పర్చుకుని దాని సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

పోరుమామిళ్ళ రూరల్, మార్చి 29ప్రభాతవార్త:



పోరుమామిళ్ళ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేరుకూరి రవికుమార్ సహకారంతో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని బుధవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి, ట్రైబల్ స్కూల్ పిఈటి అనిల్‌లు మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ విద్యారంగ సమస్యల పరిష్కారం పోరాడటమే కాకుండా సేవా కార్యక్రమాలలో కూడా ముందుంటుందని వారు తెలిపారు. విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మంచిగా రాసి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, హరి, సురేంద్ర, హైస్కూల్ హెడ్మాస్టర్ శివ ప్రసాద్, స్కూల్ వైస్ హెడ్మాస్టర్ శ్రీను, పీఈటి గోపాల్, ఎస్ఎఫ్ఐ నాయకులు సుమంత్ శివభాస్కర్, ప్రశాంత్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి, కుమారినిపై దాడి

మదనపల్లెక్రైం, మార్చి 29 ప్రభాతవార్త :

చిన్న వివాదం కారణంగా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తల్లి కుమారిడిపై దాడి చేశారు. మదనపల్లె మండలం చీకిలబైలుకు చెందిన అమరేంద్ర వ్యవసాయం చేస్తుండేవాడు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి అదే గ్రామానికి చెందిన బొడెన్న, అతని కుటుంబీకులు కలసి అమరేంద్రతో గొడవ పెట్టుకొని మూకుమ్మడిగా దాడి చేశారు. అడ్డువచ్చిన కుమారుడు అమరేంద్ర తల్లి రమణమ్మ పై దాడిచేశారు. అనుమానంతో దాడిచేశారని ఈ దాడిలో అడ్డువచ్చిన తన తల్లినికూడా కొట్టారని అమరేంద్ర ఆవేదన చెందారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తాలూకా పోలీసులు చెప్పారు.

## తంబళ్లపల్లెలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

**తంబళ్లపల్లె, మార్చి 29, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండల కేంద్రంలో బుధవారం తెదేపా మండల కన్వీనర్ రెడ్డప్పరెడ్డి ఆధ్వర్యంలో తెదేపా ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాస్ రోడ్డులో పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా మహిళా నేత సిద్దమ్మ మాట్లా డుతూ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ నాలుగు దశాబ్దాల పార్టీ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అనగారిన వర్గా లకు చట్టసభల్లో ప్రవేశం చేయించిన ఎన్టీఆర్ చిరస్మరణీయులన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు గంగరాజు, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, మాజీ ఎంపిటీసీ చలపతి నాయుడు, మ్యూజికల్ శివ, బీఎంఆర్ సిద్దారెడ్డి, తేజ, మూర్తి నాయుడు, కశెట్టి వెంకటరమణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో ఎంపిడిఓలు కీలక పాత్ర పోషించాలి

### - ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

**తంబళ్లపల్లె, మార్చి 29, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె నియోజకవర్గం లోని ఎంపీడీవోలు, ప్రజా సంక్షేమం, అభివృద్ధి పథకాలు అమలు చేయడంలో కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే పెదిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సూచించారు. బుధవారం ఆయన నివాసంలో ఎంపీడీవోలతో సమీక్ష జరిపి మండలాల్లో సచివాలయ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో పాటు జగనన్న ఇళ్ల నిర్మాణం, మహిళా సంఘాల రుణాల పంపిణీ, ఉపాధి పనులు వేగవంతం చేయడానికి ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వాలంటీర్ల సహకారంతో ముందుకు వెళ్లాలని కోరారు. ప్రభుత్వ అధికారుల పనితీరుపై నిఘా పెంచి అన్ని శాఖల పనితీరు సజావుగా జరిగేలా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సమీక్షలో ఎమ్మెల్యే అంతరంగిక సలహాదారు ఎంపీడీవో ఆనంద్‌కుమార్, ఐదు మండలాల ఎంపీడీవోలు, అధికారులు పాల్గొన్నారు.

## సమ్యలుంటే నా దృష్టికి తెండి : ఎమ్మెల్యే

**తంబళ్లపల్లె, మార్చి 29, ప్రభాతవార్త:**



ప్రజలు, ప్రజా ప్రతినిధులు తీరని సమస్యలుంటే మొహమాటం లేకుండా తన దృష్టికి తేవాలని ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి కోరారు. బుధవారం గడప గడపకు ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కన్నెమడుగు పంచాయతీ లో ముమ్మరంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి గడపలో ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారితో మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కన్నెమడుగు పంచాయతీ జడ్పీ హైస్కూల్లో రూ.1.10 కోట్లతో చేపట్టిన నాడు-నేడు పనుల పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పనులు వేగవంతం చేసి విద్యార్థులకు సౌకర్యాలు ఏర్పాటులో ముందుకు రావాలన్నారు. ఆయన వెంట మండల మండల పార్టీ అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, మల్లయ్యకొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, ఎంపీడీవో ఆనంద్‌కుమార్, ఏటీఎం గంగాధర్, ఎగ్రుండ్లపల్లి శివారెడ్డి, మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## కలికిరిలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కలికిరి మార్చి 29, ప్రభాతవార్త**



కలికిరి మండలంలో బుధవారం తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆపార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలికిరి క్రాస్ నాలుగురోడ్ల కూడలిలో నందమూరి తారక రామారావు చిత్రపటానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళి అర్పిం చారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పులి సత్యనారాయణరెడ్డి, కె. సహదేవనరెడ్డి, పీలేరు నియోజక వర్గం టిడిపి ప్రధాన కార్య నిర్వాహక కార్యదర్శి అవినాష్‌రెడ్డి, రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం.ఐ. హనీఫ్, పీలేరు నియోజకవర్గం టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కె. అగస్తీశ్వర్, కలికిరి టిడిపి అధ్యక్షులు నిజాముద్దీన్, రాజంపేట టిడిపి పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు వాసునూరి చంద్రశేఖర్, కురబసంఘం కన్వీనర్ జనార్ధన్ గౌడ్, సర్పంచులు ఎ. రెడ్డిరాం, శశికళ, మైనార్టీ నాయకులు మున్వర్ అలీ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేలం పాట ద్వారా కోసువారిపల్లెకు రూ.77 వేలు ఆదాయం

**తంబళ్లపల్లె, మార్చి 29, ప్రభాతవార్త:**

కోసువారిపల్లె పంచాయతీ వారపుసంత వేలం పాట ద్వారా రూ.77,200 ఆదాయం సమకూరినట్లు సర్పంచ్ విజయలక్ష్మి, కార్యదర్శి నరసింహులు తెలిపారు. బుధవారం సచివాలయంలో జరిగిన వేలం పాటల్లో కోసువారి పల్లెకు చెందిన ఖాసీం సాహెబ్ వేలం పాట దక్కించుకున్నారు. ఈ నిధులను పంచాయతీ అభివృద్ధి పనులకు వినియోగిస్తున్నామని సర్పంచ్ తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

**కడప కార్పొరేషన్, మార్చి 29, ప్రభాతవార్త:**



షెడ్యూల్డు కులాల వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడానికి కృషి చేయాలని సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు బుధవారం కడప కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పి.ఆంజనేయులు ఆధ్వర్యంలో ధర్నా నిర్వ హించారు. విలేకరులతో రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాట్లాడుతూ జస్టిస్ ఉషా మెహరా కమిషన్ నివేదిక ఆధారంగా ప్రస్తుతం వేసవికాల పార్లమెంటు సమావేశాలలో బిల్ ప్రవేశపెట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని ఒప్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్య దర్శి ఆంజనేయులు మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి జీవీ రమణ మాదిగ, నాయకులు బీసీ గంగులు మాదిగ, మద్దూరి సుబ్బరాయుడు మాదిగ, పి.సుబ్బరాయుడు మాదిగ, బాలుడు మాదిగ, నాగభూషణం మాదిగ పాల్గొన్నారు.

## తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ములకల చెరువు, మార్చి 29, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన ములకల చెరువులో తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల తెదేపా కన్వీనర్ పాలగిరి సిద్ద ఆధ్వర్యంలో స్థానిక మూడు రోడ్ల కూడలిలో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ సిద్ద మాట్లాడుతూ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ నాలుగు దశాబ్దాల పార్టీ తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మౌలా, కట్టా హరి, వెంకట స్వామి, రామాంజులు, కె.వి.రమణ, శివన్న, రమణప్ప, సుబ్బి నాయుడు, రెడ్డప్ప పాల్గొన్నారు.

## టిడిపి, వైసిపి పాలనలో వ్యత్యాసాన్ని గమనించండి

**ప్రొద్దుటూరు మార్చి 29, ప్రభాతవార్త**



రాష్ట్రంలో 2014 నుండి 19 వరకు పాలించిన చంద్రబాబు పాలనలో ప్రజలకు డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మోసం చేసిన వైనాన్ని, ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఇచ్చిన హామీలను తూచా తప్పక అమలు చేస్తున్న వైనంలో గల వ్యత్యాసం మహిళలు గమనించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 34వ వార్డు నుండి 41వ వార్డులలో ఉన్న స్వయం సహాయక పొదుపు సంఘాల గ్రూపు మహిళలకు మూడవ విడత డ్వాక్రా రుణమాఫీ పంపిణీ నేపథ్యంలో మెప్మా శాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత చంద్రబాబు ప్రభుత్వంలో డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చక మోసం చేశారని విమర్శించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రొద్దుటూరు నియోజకవర్గ శాసన సభ్యునిగా తనను ముఖ్య మంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి వైసీపీ సీనియర్ నాయకులు కాకర్ల నాగశేషారెడ్డి రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి నరసింహారావు కౌన్సిలర్లు వరలక్ష్మి, బాలాజీ, అరుణాదేవి, రమాదేవి కె.అనిల్‌కుమార్, రామలక్ష్మమ్మ, అరుణ వైసీపీ నాయకులు నాగేంద్ర, డీలర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రొద్దుటూరు మార్చి 29, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరులో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక గౌని సర్కిల్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి ఎస్ ముక్తియర్ టిడిపి పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని కాపాడాలని ఉద్దేశంతో తెలుగు ప్రజల కోసం పార్టీని స్థాపించినట్లు పేర్కొన్నారు అగ్రకులా లకే పరిమితమైన రాజకీయ అధికారాన్ని బీసీ ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనార్టీలకు చేరువయ్యేలా చేసిన ఘనత ఎన్టీఆర్‌కి దక్కుతుందన్నారు ఆడపడుచులకు ఆస్తులలో సమాన హక్కుతో పాటు విద్య ఉపాధి రాజకీయ సామాజిక రంగాలలో అవకాశం కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదని తెలిపారు కార్య క్రమంలో ప్రొద్దుటూరు మండల టిడిపి ఇన్చార్జి బాబులరెడ్డి విశ్వనాథరెడ్డి చంద్ర తెలుగు యువత నాయకులు యమ్మనూరు ఆంజనేయులు, చల్లా సాయి రాం, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, ఖలీల్, కులాయప్ప, సుబ్బారెడ్డి నాయబ్ పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని జేసీకి వినతి

**కడప వైద్యవిభాగం, మార్చి 29, ప్రభాతవార్త:**



కడప తహసీల్దారు శివరామిరెడ్డి 2019 సాధారణ ఎన్నికలలో కడప మండలానికి వచ్చి నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతూ మండలంలో అనేక భూ అక్రమాలకు పాల్పడుతున్నందున ఆయనపై చర్యలు తీసుకోవాలని బుధవారం జాయింట్ కలెక్టరు సాయికాంత్‌వర్మకు జేఏసీ నాయకులు వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా తహసీ ల్దారు కడపలో కొనసాగుతూ కడప మండల పరిధిలోని భూకబ్జాదారులకు, తమకు అనుకూలమైన వారికి అమ్ముకుంటూ కోట్లాది రూపాయలు గడించినట్లు తెలిసిందన్నారు. ఆయనపై సమగ్ర విచారణ జరిపి అందుకు బాధ్యులైన తహసీ ల్దారుపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ఛైర్మన్ మల్లికార్జున, జనతాదళ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, రాయలసీమ ఎస్సీ, ఎస్టీ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ ఫోరం కన్వీనర్ జేవీ రమణ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాన్ని రాజకీయం చేయొద్దు

### - మండల సచివాలయ కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి

**సిద్దవటం, మార్చి 29, ప్రభాతవార్త:**



రోడ్డు ప్రమాదాన్ని రాజకీయం చేయడం బత్యాలకు తగునా అని మండల సచివాలయ కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి విమర్శించారు. మండల కేంద్రమైన సిద్దవటం లో బుధవారం వైసీపీ నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తహసీల్దార్ వనజాక్షిని ఇసుక క్వారీలో అతి ఘోరంగా జుట్టు పట్టుకొని కొట్టిన సంగతి మీకు గుర్తు లేదా అని ప్రశ్నిం చారు. పొరపాటున జంగాలపల్లె ఇసుక క్వారీకి వస్తున్న టిప్పర్ ఆటోను ఢీకొంటే గగ్గోలు పెట్టడం సరికాదన్నారు. మండల వైసీపీ కన్వీనర్ సింగం నీలకంఠారెడ్డి మాట్లాడుతూ ఇసుక రీచ్‌లో ఏమైనా అవినీతి జరిగితే అధికారులకు ఫిర్యాదు చేయాలే తప్ప ఇసుక రీచ్‌లోకి వెళ్లి రాద్ధాంతం చేయడం తగదన్నారు. కార్య క్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ నూర్, వైసీపీ మండల ఉపా ధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, నిమ్మకాల ప్రసాద్‌రెడ్డి, ఆలం కృష్ణ చైతన్య, మండల వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి 41వ ఆవిర్బావ దినోతవ వేడుకలు

**పెద్దమండ్యం మార్చి 29 ప్రభాతవార్త**



41వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన తెలుగుదేశం ఆవిర్భావ దినంను పురస్కరించుకుని తెలుగుదేశం శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. బుధవారం ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఎన్టీఆర్ అమర్‌రహే అంటూ నినాదాలు చేశారు. తెలుగుదేశం జెండా మళ్ళీ రెపరెపలాడుతుందని మండల టిడిపి అధ్యక్షులు వెంకట రమణా, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పార్టీఆవిర్భావం నుండి పార్టీకి సేవలు చేసిన సీనియర్ నాయకులకు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు నారా రామచంద్రా, హాషీం సాహెబ్, డివిరమణ, పూలసెట్టి సుబ్బయ్య, రసూల్‌సాబ్, నాగమల్ రెడ్డి, మురాషా, బాబ్‌జాన్, రెడ్డిపీర్, క్రిష్ణారెడ్డి, సుబ్బయ్య, మోహనా, వీరప్ప, ముదినేని వెంకట రమణ, చిన్నరెడ్డి బాషా, గంగాదర, పాల్గొన్నారు.

## ప్రజల ముంగిటికి పోస్టల్, బ్యాంకింగ్ సేవలు

**రాజుపాళెం,ప్రభాతవవార్త. మార్చి29,ప్రభాతవార్త.**



దేశవ్యాప్తంగా పోస్టల్ బ్యాంకింగ్ సేవలను అన్ని ప్రాంతాల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావటం కోసం భారత ప్రభుత్వం యుద్ధప్రాతిపధికన చర్యలను చేపట్టినట్లు ప్రొద్దుటూరు డివిజనల్ పోస్టల్ సూపరిడెంట్ కె.పి.రవిబాబు తెలిపారు. మండల పరిధిలోని కొర్రపాడు సబ్‌పోస్టాఫీసును బుదవారం సందర్శించి సబ్‌పోస్టు మాస్టర్ సునీల్ ఆద్వర్యంలో, మండల పరిధిలోని అన్నిబ్రాంచ్‌పోస్టు మాస్టర్లతో, సిబ్బందితో సమావేశం నిర్వహించి భారతప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆన్‌లైన్‌సౌకర్యాలతో పోస్టల్ బ్యాంకింగ్ వ్యవస్థను అన్నిప్రాంతాల ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చి పోస్టల్ సేవలను కల్పించి నమ్మకంతో కూడిన మెరుగైన సేవలను అందించాలనే సంకల్పంను పోస్టల్ శాఖలో ఉన్న ప్రతి అధికారి, సిబ్బంది విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టంట్ సూపరిడెంట్ మధుసూధన్‌రెడ్డి బ్రాంచిల వారిగా ఖాతాల టార్గెట్‌ను వివరించారు. పోస్టల్ సేవలు ప్రజలందరికి దరిచేర్చి భారత ప్రభుత్వ పోస్టల్‌శాఖ పైన ప్రజల కున్ననమ్మకంను నిలుపుదామని తెలిపారు. కార్యక్రమంలో మైల్‌వర్కిల్ బాబాఫకృద్దీన్,యస్‌పియం.సునీల్,బిపియంలు సిబంది పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం తనిఖీ

**కడప లీగల్, మార్చి 29, ప్రభాతవార్త:**



వల్లూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.కవిత తనిఖీ చేశారు. అనంతరం ఆమె న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసి విద్యార్థినిలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 గురించి వివరించారు. విద్యార్థినిలు సత్‌ప్రవర్తనతో విద్యను అభ్యసించి చదివిన సంస్థకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఉన్నత శిఖరాలను అధిరోమించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో లిల్లమ్మ, ప్రిన్సిపల్ నజీమున్నిసా, టటీచర్లు, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మోహన్‌రావు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

### కృపా ఓల్డేజ్ హోంలో న్యాయ విజ్ఞాన సదస్సు

సీనియర్ సివిల్ జడ్జి కవిత వల్లూరులో ఉన్న కృపా ఓల్డేజ్ హోం తనిఖీ చేశారు. న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం, సీనియర్ సిటిజన్ చట్టాలపై వివరించారు.

## దళితుల భూములు ఆక్రమించిన వారిని శిక్షించాలి

**కడప ఎడ్యుకేషన్, మార్చి 29, ప్రభాతవార్త:**



జిల్లాలోని పోరుమామిళ్ల మండలం దమ్మనపల్లి పంచాయతీలోని ఈదలపల్లె దళితుల భూములను రమణారెడ్డి, భూ కబ్జా చేసి అక్రమాలకు పాల్పడుతున్నారని వెంటనే వారిపై చర్యలు తీసుకొని దళితులకు న్యాయం చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకులు మాతయ్యలు డిమాండ్ చేశారు. భూ కబ్జాదారుల నుంచి దళితుల భూమిని కాపాడాలని కోరుతూ బుధవారం జిల్లా రెవెన్యూ అధికారి డీఆర్వో గంగాదర్‌కు వినతిపత్రం అందించారు. ఏఐఎఫ్‌బీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, ఎంఎస్‌పీ జిల్లా నాయకులు మాతయ్య మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలం ఈదలపల్లె ఎస్సీ కాలనీవాసులకు 1998 ఆగస్టు 15వ తేదీన 114-బిలో దాదాపు రెండున్నర ఎకరాల భూమిని అప్పటి ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని ఇప్పుడు భూ కబ్జాదారులైన జిల్లాల రమణారెడ్డి, పుల్లూరు వరలక్ష్మి అక్రమంగా దళితుల భూములను ఆక్రమించి ప్లాట్ల బిజినెస్ చేయడం దుర్మార్గమని వారు ఆవే దన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కలెక్టర్ వెంటనే స్పందించి ఈదలపల్లి ఎస్సీ కాలనీ వాసుల ఇళ్ల స్థలాలను కాపాడి వారికి న్యాయం చేయాలని లేని పక్షంలో ఆమరణ నిరాహారదీక్షలు చేపడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ పార్టీ నాయకులు అశోక్, దేవా, రమేష్ పాల్గొన్నారు.

## జీ-20పై జిల్లా స్థాయి నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్

**కడప వైద్యవిభాగం, మార్చి 29, ప్రభాతవార్త:**



యువత నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని రాజకీయాల్లో కూడా రాణించాలని పలు పథకాల గురించి యువత మధ్య చర్చ జరగడం వలన ఆ పథకాలు ఇంకా విస్తృతంగా ప్రజలు వినియోగించుకునే అవకాశం ఉందని జిల్లా అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు అన్నారు. భారత ప్రభుత్వం కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర కడప జిల్లా వారి ఆధ్వర్యంలో జి-20పై జిల్లా స్థాయి నైబర్ హుడ్ యూత్ పార్ల మెంటులో భాగంగా నాగార్జున కళాశాల యువతతో మాక్ పార్లమెంటు కార్య క్రమాన్ని స్థానిక నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహిం చారు. అతిథులు మైనార్టీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రహ్మయ్య సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ ఎలాంటి మాక్ పార్లమెంట్ ద్వారా యువతీ యువకులు అవసరమైన చట్టాలను యువ సంపదను కాపాడే ఉమెన్ అర్బన్ డెవలప్‌మెంట్ స్టార్ట్ అప్ ఇండియా, హెల్త్ పీఎంఈజీపీ, డిజిటల్ ఇండియా ఎడ్యుకేషన్ ఎన్నో వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా యూత్ ఆఫీసర్ మణికంఠ, రఘురామిరెడ్డి తమ అమూల్యమైన సందేశాన్ని వివరించారు. ఎస్‌బీసీసీ కోఆర్డినేటర్ కెతూరా, నాగార్జున కాలేజీ యాజమాన్యం రామకృష్ణరెడ్డి, శివ, విష్ణుమోహన్‌రెడ్డి, డైరెక్టర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నీలవేణి, శ్రావణి, సుబ్బనరసయ్య, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. యువత చేసిన పార్లమెంట్ అందరినీ అబ్బుర పరి చింది. పలువురు వక్తలు ప్రశంసించారు. వారందరికీ బహుమతులు ప్రదానం చేశారు. కార్య క్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు.

## ఆదరణకు ఉత్తమ యువజన సంఘం అవార్డు

**ప్రొద్దుటూరు మార్చి 29, ప్రభాతవార్త**



కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణంలో ప్రార్థించే పెదవుల కన్నా చేయూతనిచ్చే చేతులు మిన్న అన్న నినాదంతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థకు కడప నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో ఉత్తమ యువజన సంఘం అవార్డును జిల్లా ప్రభుత్వ అధికారుల చేతుల మీదుగా అధ్యక్షులు బైసాని సత్యనారాయణకు అందించారు. ఈ సందర్భంగా వైశాలి సత్యనారాయణ మాట్లాడుతూ తమ సంస్థ చేస్తున్న సేవలను గుర్తించి ఉత్తమ యువజన సంఘం అవార్డును అందించిన సంద ర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఎన్నో సేవలు చేయడానికి సహకరించిన దాతలకు మిత్రులకు శ్రేయోభిలాషులకు సంస్థ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అవార్డును అందించిన వారిలో సర్వ శిక్ష అభి యాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి అగ్రికల్చర్ జాయిన్ డైరెక్టర్ నాగేశ్వరరావు స్టెప్ సీఈవో వివి సుబ్బారాయుడు ఎస్ బి సి కమ్యూ నికేషన్ జిల్లా కోఆర్డినేటర్ కేతుర నెహ్రూ యువ కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ మణి కంఠ ఉన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు మాధవ శంకరాచారి కోటా నరసింహారెడ్డి శివకృష్ణ ఆచారి సాయిరవి పాల్గొన్నారు.

## పాన్‌కార్డుకు ఆధార్ అనుసంధాన రుసుము రద్దు చేయాలి : సిపిఐ

**ప్రొద్దుటూరు మార్చి 29, ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం మార్చి 31 లోగా ప్రతి ఒక్కరూ పాన్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని ప్రకటించిన నేపథ్యంలో అనుసంధానం చేసుకునేందుకు 1000 రూపాయల రుసుమును చెల్లించవలసి ఉందని సామాన్య ప్రజలకు ఇది భారమవుతుందని వెంటనే కేంద్ర ప్రభుత్వం రుసుము ను రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి చేసింది ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు కేంద్ర ప్రభుత్వం పాన్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేసేందుకు 1000 రుసుమును విధించిందని సామాన్యులు చెల్లించలేక పోతున్నారని తెలిపారు. ఎందుకంటే కరోనా అనంతరం సామాన్య మధ్య తరగతి ప్రజల జీవనం కొనసాగించేందుకు భారమైందన్నారు ఇలాంటి పరిస్థితుల్లో అనుసంధానం పేరుతో రుసుము చెల్లించాలని ప్రజలపై భారం మోపడం సరైనది కాదన్నారు. తక్షణమే రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## వేలంపాటలో పంచాయతీకి భారీ ఆదాయం

**పెద్దమండ్యం మార్చి 29 ప్రభాతవార్త**

పెద్దమండ్యం వారపుసంత, బస్టాగేటు సవాలు వేలం పాటలో పంచాయితీకి గత సంవత్సరం కంటే అధికంగా లక్ష రూపాయలు ఆదాయం వచ్చినట్లు, సర్పంచ్‌బాషా కార్యదర్శి జగన్ తెలిపారు. దీంతో పంచాయతి అభివృద్దికి కృషి చేస్తానని సర్పంచ్ బాషా అన్నారు. గేటు వసూలు నిబంధనలకు ఉల్లంగించి వసూలు చేయరాదని, గేటు టారీఫ్‌ను సచివాలయం ఆర్‌బీకే, ఎంపిడివో ఆఫీస్ నందు పట్టికను రూపొందించి నోటీస్ బోర్డులో ఉంచిన ప్రకారమే గేటు వసూలు చేయాల్సి వుంటుందని తెలిపారు. సంతగేటు వెంకట రమణ నాయుడు, గేటును షబ్బీర్ అహమ్మద్ కైవసం చేసుకున్నట్లు తెలిపారు.

## మండలస్థాయి ఆరోగ్యశాఖ సమీక్షా సమావేశం

**ఖాజీపేట మార్చి 29, ప్రభాతవార్త**



ఖాజీపేట మండలంలోని ఖాజీపేట మిడుతూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందికి, యంఎల్ హెచ్ పి (సిహెచ్ఓ ) లకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ గణాంకాధికారి వి. జార్జి సూచించారు. ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా గణాంకాధికారి వి.జార్జి ఖాజీపేటకు చేరుకొని వైద్య సిబ్బందికి "సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ " లక్ష్యాలను అధికమించాలని ఆయన సూచించారు. ఖాజీపేట తహసీల్దార్ రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా, వైద్యం పైన ఎక్కువగా ప్రాధా న్యత ఇస్తున్నారని తెలియజేశారు. ఖాజీపేట యంపిడిఓ శివరామిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉండే కిషోర బాల బాలికలను చైతన్య వంతు లను చేయా లన్నారు, అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టికహారం పిల్లలు తప్ప కుండ తీసుకోవాలన్నారు. జిల్లా గణాంకాధికారి జార్జి మాట్లాడుతూ వైద్య సిబ్బంది గ్రామీణ ప్రాంతాలలో ఉండే చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ఏ ఒక్క డోసు మిస్ కాకుండా దశల వారిగా, వయస్సుల వారిగా, ఏ ఏ టీకాలు ఏ సమయంలో వేయాలన్నది తెలుకొని పిల్లలకు వాక్సిన్ వేయాలన్నారు. పోషకాహారా లోపం, సామ్, మామ్ కలిగిన పిల్లలను గుర్తించాలని రక్త హీనత ను అధికమించాలని, కౌమరా దశ, బాల్య వివాహాలను నివారించుట, ప్రసూతి సంరక్షణ చిన్న పిల్లల ఆరోగ్యం యన్‌సిడిసిడి సంక్రమిత, అసంక్రమిత వ్యాధులపై అవగాహన కల్పించుట, నివారించుట లాంటివి తెలియజేయాలి. అనంతరం అన్ని రిజిస్టర్స్, రిపోర్ట్స్, రికార్డ్స్ తనిఖీ చేసి సిబ్బందికి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల సిహెచ్ ఓ వెంకట సుబ్బమ్మ మండల ఆరోగ్య విస్తరణ అధికారులు రాఘవయ్య, నాగభూష ణం, పెంచల్ రెడ్డి,సూపర్ వైజర్స్ కృష్ణప్రియ, యంఎల్‌హెచ్‌పిలు, ఏయన్‌యం పాల్గొన్నారు.

## మైదుకూరు న్యాయవాదుల సంఘం ఎన్నికలు

**మైదుకూరు మార్చి 29, ప్రభాతవార్త**



మైదుకూరు న్యాయవాదుల సంఘం ఎంపిక బుధవారం కోర్టు నం దు జరిగింది. మైదుకూరు బార్ అసోషి యేస్ అధ్యక్షులుగా ఖాజీపేట మండలం సిద్దాంతిపురంకు చెందిన పీవీ నారా యణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి.మఠం కు చెందిన రామయ్య, సహయ కార్యదర్శి మైదుకూరుకు చెందిన భూమిరెడ్డి శ్రీనివాసులు, మహళ న్యాయ వాదుల కార్యదర్శిగా దువ్వూరుకు చెందిన సోమేసుల సుచిత్ర ఎంపికయ్యా రు. సంఘం ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నికోవడం పట్ల న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపికలో సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఘనంగా తెదేపా 41వ ఆవిర్భావ దినోత్సవం

**జమ్మలమడుగు, మార్చి 29, ప్రభాతవార్త:**



తెదేపా 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నారాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం టెలిఫోన్ కార్యాలయం దగ్గర తెదేపా జెండాను జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ల అనే నినాదంతో బడుగు, బలహీన వర్గాల కోసం పార్టీ స్థాపించడం జరిగిందన్నారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఘనత నందమూరి తారక రామారావుదే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ మహోత్సవ్-2023

**జమ్మలమడుగు, మార్చి 29, ప్రభాతవార్త:**



స్వచ్ఛ మహోత్సవ్-2023లో భాగంగా బుధవారం జమ్మలమడుగు మున్సిపల్ పరిధిలో ఛైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, మున్సిపల్ కమిషనర్ జి.వెంకట రామిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నూర్‌బాషా ఆధ్వర్యంలో స్వచ్ఛ మహోత్సవ్ జరపడం జరిగింది. ఇందులో భాగంగా ఎస్‌హెచ్‌జీ మెంబర్లు, మెప్మా సిబ్బంది, శానిటేషన్ సెక్రటరీ పాల్గొన్నారు.

## అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఆఫీస్ బేరర్స్ ఎన్నిక

**జమ్మలమడుగు, మార్చి 29, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు అడ్వకేట్ బార్ అసోసియేషన్ న్యాయవాదుల ఎన్నికల సందర్భంగా సమావేశం ఏర్పాటు చేసి బార్ ప్రెసిడెంట్ సెక్రటరీ ఆఫీస్ బేరర్స్‌ను బుధవారం ఎన్నుకోవడం జరిగింది. జమ్మలమడుగు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా దేవగుడి నారాయణరెడ్డి, సెక్రటరీగా కె.వి.మురళీధర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా ముని సుబ్బారెడ్డి, జాయింట్ సెక్రటరీగా రామ్మోహన్, ట్రెజరర్‌గా జేఎల్ మహేశ్వరిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ముందస్తు శ్రీరామ నవమి వేడుకలు

**కమలాపురం, మార్చి 29, ప్రభాతవార్త:**




కమలాపురం పట్టణంలోని స్థానిక వెన్నెల ఇంగ్లీష్ మీడియం స్కూలు నందు విద్యార్థులకు శ్రీరాముడు, సీతా మాత, లక్ష్మణుడు, శ్రీఅభయాంజనేయ స్వాముల వేషధారణలతో హిందూ సాంప్రదాయాలు ఉట్టి పడేలా పిల్లలకు వివిధ వస్త్రధారణతో అలరింపజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అప్పాజీ, హెడ్ మిసెస్ మాధవి, ఉపాధ్యాయునిలు మాట్లాడుతూ మా విద్యార్థులకు ప్రతి పండగకు వాటి విశిష్టతను గురించి తెలుపుతూ ఆ సందర్భానికి తగిన ప్రముఖ పాత్రల ప్రాముఖ్యతలు గురించి తెలిసేలా వివరిస్తూ ప్రతి పండగకు చేస్తామని తెలిపారు. ఈ శ్రీరామ నవమి పండగ కూడా ముందస్తుగా మా విద్యార్థులకు శ్రీసీతా రాముల గురించి పండగ విశిష్టత గురించి తెలుపుతూ ఈ వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు ఓపికతో తమ పిల్లలను వివిధ వేషధారణలతో తయారు చేసి పంపించినందుకు ఈ సందర్భంగా వవారికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## టీడీపీ 41వ ఆవిర్భావ దినోత్సవం

**కమలాపురం, మార్చి 29, ప్రభాతవార్త:**



తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టడమే లక్ష్యంగా ఏర్పడిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీడీపీ రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు తెదేపా నేతలు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. అన్న ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకిత మవ్వా లని కోరుకుంటున్నామని చెప్పారు. పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ 41 సంవత్సరాల ప్రస్థానం ప్రగతి కోసం తెలుగుదేశం కృషి చేసిందన్నారు. జెండా మోసిన ప్రతి కార్యకర్తకు, పార్టీ కోసం ప్రాణ త్యాగాలు చేసిన కార్యకర్తలు, నాయకుల కుటుంబాలకు వందనాలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు రాఘవ రెడ్డి, ఉపాధ్యక్షుడు అంకిరెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి మాజీ ఛైర్మన్ జంపాల నరసింహారెడ్డి, నియోజకవర్గ కాపు ప్రచార కార్యదర్శి దాది రామయ్య, మైనార్టీ నాయకులు ఖాదర్‌బాషా, రమేష్‌రెడ్డి, మల్లేష్, ఐటీడీపీ అబ్దుల్ నబీ పాల్గొన్నారు.

## ఆరోగ్య సేవలు అందరికీ అందాలి

బద్వేలు అర్బన్, మార్చి 29 ప్రభాతవార్త :62



మండల పరిధిలోని తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు పట్టణ పరిధిలోని కోట వీధి, సురేంద్ర నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు, సిహెచ్‌వోలకు యస్.డి. గోల్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడంతో పాటు జాతీయ ఆరోగ్య కేంద్రం పై జిల్లా అడిషనల్ వైద్య అధికారి డా॥ ఖాదర్ వల్లితో పాటు కడప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి సమీక్ష నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాతృ మరణాలు, శిషు మరణాలు లేకుండా ప్రతి లబ్దిదారులకు ఆరోగ్య సేవలందించాలని, సంక్రమణ, అసంక్రమణ వ్యాధులను, సీజనల్ వ్యాధులను సరైన సమయంలో వైద్యం అందించి అరికట్టాలని సూచించారు. అంతే కాకుండా టీబి జబ్బులపై సమీక్షించడం జరిగింది. టీబి నివారణ పై ప్రతిఒక్కరూ శ్రద్ధ వహించి టీబి రహిత సమాజాన్ని నిర్మించే విధంగా కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో డా॥ జ్యోత్స్న, డా॥ వినయ్ కుమార్, సౌమ్య, హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, వెంకటమ్మ, సూపర్‌వైజర్, ఏఎన్ఎంలు, సిహెచ్‌వోలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## నేడే సీతారాముల కళ్యాణ మహోత్సవం

బద్వేలు రూరల్, మార్చి 29 ప్రభాతవార్త :



మండల పరిధిలోని బయనపల్లె గ్రామంలో వెలసివున్న శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు, ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం 10 గంటలకు సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు, మధ్యాహ్నం 12 గంటల నుండి భక్తాదులకు అన్న ప్రసాద కార్యక్రమం, సాయంత్రం శ్రీ సీతారామ చంద్రులను ప్రత్యేక పల్లకిలో భక్త బృంధంచే గ్రామోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీ వసంత నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని శ్రీరామ నవమి పట్టాభిషేకం, వసంత నవరాత్రి వేడుకలను వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తాదులు వేడుకలలో పాల్గొని జయప్రదం చేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వేంపల్లె, మార్చి 29, ప్రభాతవార్త :



వేంపల్లెలోని టీడీపీ నేత మహమ్మద్ షబ్బీర్ కార్యాలయంలో తెదేపా 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పేర్ల పార్థసారధిరెడ్డి, మహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ ముఖ్యమంత్రి, పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే కేకు కట్ చేసి నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1982 మార్చి 29న దివంగత ఎన్టీఆర్ తెదేపాను స్థాపించారన్నారు. పార్టీ స్థాపించిన 8నెలల కాలంలోనే టీడీపీ అధికారంలోకి వచ్చిందన్నారు. పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పునాదులు వేశారని తెలిపారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు, పేద ప్రజలకు బాసటగా నిలిచాయని ఆయన ప్రారంభించిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని చెప్పారు. బడుగు, బలహీన వర్గాల పార్టీ పేద ప్రజలకు అండగా నిలిచే ఏకైక పార్టీ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు, సంస్కరణలో తీసుకువచ్చిన పార్టీ తెదేపా అని, 41 సంవత్సరాల సేవలను గుర్తు చేసుకున్నారు. జాతీయ రాజకీయాల్లో టీడీపీ తనదైన ముద్ర వేసిందని వారు పేర్కొన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ విజయానికి ప్రతిఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని, భవిష్యత్తు తెదేపాదే అని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎన్.క్రిష్ణారెడ్డి, తిప్పారెడ్డి, పివి రమణ, మోహన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, అల్లాబకాష్, దొంతు సుబ్బారావు, రామగంగిరెడ్డి, ఎద్దుల కొండ్రాయుడు, గోటూరు నాగభూషణం, మహబూబ్ షరీఫ్, ఇలియాస్, సుధాకర్‌రెడ్డి, రామిరెడ్డి, గంగిరెడ్డి, లక్ష్మినారాయణ, చెండ్రాయుడు, బాబాగౌస్, గణేష్‌నాయక్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్

– సర్పంచ్ లక్ష్మీదేవమ్మ

గాలివీడు, మార్చి 29ప్రభాతవార్త:



విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్ కలదని గాలివీడు సర్పంచ్ లక్ష్మీదేవమ్మ పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి. రెడెన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఎంపిడివో శేఖర్ నాయక్‌తోకలిసి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పది పబ్లిక్ పరీక్షలకు హాజరుకాబోవు విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ప్రణాళికబద్దంగా సన్నద్ధం కావాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గాలివీడు వైద్యాధికారిణి రాధా మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంతోనే సమ సమాజ స్థాపన

గాలివీడు, మార్చి 29ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీతోనే సమ సమాజ స్థాపన జరుగుతున్నదని మాజీ ఎంపిపి వెంకటనారాయణరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, సర్పంచ్ పార్థసారధి రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలి సమీపంలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజమే దేవాలయంం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించాడని తెలిపారు. బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధి కోసం ఎన్టీ రామారావు పార్టీని స్థాపించి వారిలో రాజకీయ చైతన్యాన్ని తీసుకువచ్చాడని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఒక సిద్దాంతం కలిగిన పార్టీగా రాష్ట్రంలోనే కాకుండా దేశంలో కూడా పేరు ప్రఖ్యాతులు గాంచిందని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ విధానాలను ఇతర రాష్ట్రాలలోని పార్టీలు కూడా అనుసరించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మహమ్మద్ రియాజ , టిడిపి మండల నాయకులు డాక్టర్ రామచంద్రారెడ్డి,

## మహిళల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

కొండాపురం, మార్చి 29, ప్రభాతవార్త :



రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి అన్నారు. కొండాపురం మండలంలో బుధవారం డ్వాక్రా మహిళలకు వైఎస్ఆర్ ఆసరా మూడో విడత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మహిళలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట మేరకు ప్రస్తుతం మూడో విడత రుణమాఫీని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేశారని తెలిపారు.

## ఒంటిమిట్టలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఒంటిమిట్ట మార్చి 29 ప్రభాతవార్త:



ఒంటిమిట్టలో తెలుగుదేశం పార్టీ 41 ఏళ్ళ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల తెలుగుదశం పార్టీ ప్రదాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు ఆద్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ జెండాను ఎగురవేసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నరు.ఈ సందర్బంగ ఆయన మాట్లాడుతూ1983లో పార్టీ స్దాపించి 9నెలలలోనే ప్రభుత్వం ఏర్పటు చేసిన ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీకి మాత్రమే దక్కుతుందన్నారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరితారక రామారావు ఆని ఆన్నరు. పేదలకు ఆనేక సంక్షేమ పదకాలను ప్రవేశ పెట్టారాన్నరు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఆద్యక్షుడుగజ్జల నరసింహారెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఒబినేని సుబ్బమ్మ, లీగల్ సెల్ రా ష్ట్ర కార్యదర్శి రామదాసు, నాయకులు మెదుగుల నరసింహాలు, మామిళ్ళ కృష్ణయ్య, డాక్టర్ కృష్ణ, చింతగింజల సుబ్రమణ్యాం, ఉన్నం కిరణ్‌కుమార్,మాజీ సర్పంచ్ నరసింహులు,ఐవారయ్య,వెంకటరమణ, ఆనంతయ్య, షఫీ, శివశంకర్, రాంప్రసాద్, కట్ట గోపాలకృష్ణ, రామసుబ్బయ్య, బివిరమణ, తదితరులు పాల్గోన్నారు.

## అదనపు సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి

– ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి రూరల్, మార్చి 29, ప్రభాతవార్త:



రాయచోటి పట్టణంలో అదనపు సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం శ్రీకాంత్‌రెడ్డి నూతన పోలీసు స్టేషన్‌ను సందర్శించి సీసీ కెమెరాల పనితీరును ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పట్టణంలో అదనంగా రూ.5లక్షల నిధులతో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. డీఎస్పీ శ్రీదర్, సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సైలు నరసింహారెడ్డి, రఫీ, ఇనాయతుల్లా, మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, మార్కెట్ కమిటీ ఛైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మదనపల్లె పరిశీలకులు హబీబుల్లాఖాన్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, ఆసీఫ్, అలీఖాన్, వ్యవసాయ జిల్లా సలహా కమిటీ సభ్యుడు దిన్నెపాడు రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆవిర్భావ దినోత్సవంలో పంతగాని

రైల్వేకోడూరు రూరల్, మార్చి 29 ప్రభాతవార్త 4



హైదరాబాదు రాష్ట్రంలోని నాంపల్లి గార్డెన్స్ నందు బుధవారం తెలుగుదేశంపార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నట్లు రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు, రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు పంతగాని నరసింహప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ప్రవేశపెట్టిన తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని, రానున్న రోజుల్లో జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర యువనేత నారా లోకేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీకి పూర్వవైభవం రానున్నదని పంతగా ని అన్నారు. రాష్ట్రం నుండి తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, అభిమానులు ఎంతో మంది ఈ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొనడం శుభసూచకమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత నాయకులు బొక్కసం సునీల్, అమర్, జుబేర్, కూని చంద్రయ్య, సూర్యప్రకాష్‌నాయుడు, హరి, కస్తూరి దినేష్ తదితరులు పాల్గొన్నట్లు వారు తెలిపారు.

## వైద్యుల సూచనలు పాటించాలి

దువ్వూరు, మార్చి 29, ప్రభాతవార్త:



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం వైద్యసిబ్బంది సమావేశం ఏర్పాటు చేసి సుస్థిర అభివృద్ధి లక్ష్యం, వైద్యుల సలహాలు పాటించాలని కోరుతూ సమావేశం నిర్వహించారు. ఇందులో వైద్యాధికారి డా.సమీరా మాట్లాడుతూ ఆరోగ్యసిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, స్కూలు టీచర్లు కలిసి ఫారాలు పూర్తి చేసి కలెక్టర్ కార్యాలయానికి అందజేయాలన్నారు. నోడల్ అధికారి ప్రమీలమ్మ మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది తల్లి, పిల్లల ఆరోగ్యం గురించి మరియు వ్యాధి నిరోధక టీకాలు, అంటుకాని వ్యాధుల గురించి తెలిపారు. గతంలో 5 సంవత్సరాల క్రితం దువ్వూరు మండలంలో మగ, ఆడ నిష్పత్తి వెయ్యి మంది బాలురకు 820 మంది బాలికలు మాత్రమే ఉన్నారని ప్రస్తుతం 995 మంది బాలికలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యాధికారి కుమారి, చింతకుంట వైద్యాధికారులు డా.రోషిణి, సుచరిత, వైద్యసిబ్బంది శివరామయ్య, మురళీధర్‌మూర్తి, విజయకుమారి, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు

పుల్లంపేట, మార్చి 29 ప్రభాతవార్త



తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకవిలువలు చిరుదాన్యాల నుంచి వస్తుందని అంగన్వాడి పుల్లంపేట మండల సూపర్‌వైజర్ మణెమ్మ అన్నారు. స్థానిక పిహెచ్‌సిలో బుధవారం గర్భవతులకు, బాలింతలకు, తల్లులకు చిరు దాన్యాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. తక్కువ ఖర్చుతో రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు, ఉలవలు, పెసలు, మినుములతో తయారు చేసుకొని తినాలని ఆమె కోరారు. ప్రతిరోజు ఈ విధంగా చిరుదాన్యాలను తినడం వల్ల ఆరోగ్యకరంగా ఉంటారని ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా వారికి పిహెచ్‌సిలో పరీక్షలను కూడా చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని దేవసముద్రం, కోనెయ్యగారిపల్లె, బావికాడపల్లె కేంద్రాల్లో కూడా నిర్వహించినట్లు ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో గంగమ్మ, సుబ్బమ్మ, వి.లక్ష్మీ, నాగలత తదితరులు హాజరయ్యారు.

## ఐఎన్‌టీఎస్‌ఓ ఒలింపియాడ్‌లో శ్రీ చైతన్య విజయభేరి

కడప ఎడ్యుకేషన్, మార్చి 29, ప్రభాతవార్త:

దేశవ్యాప్తంగా 10వ తరగతి విద్యార్థులకు జరిగిన ఐఎన్‌టీఎస్ఓ పరీక్ష ఫలితాలలో శ్రీచైతన్య స్కూలు తిరుగులేని ఆధిపత్యాన్ని చాటింది. ఆలిండియా విభాగంలో ఐఎన్‌టీఎస్ఓ 150 ల్యాప్‌టాప్‌లను ప్రకటించగా అత్యధికంగా 96 (64%) మంది శ్రీచైతన్య విద్యార్థులు ల్యాప్‌టాప్‌లను గ్రాండ్ ప్రైజుల సాధించారని మరియు ఐఎన్‌టీఎస్ఓ 750 ట్యాబ్‌లను ప్రకటించగా అత్యధికంగా 472 (63%) మంది శ్రీచైతన్య విద్యార్థులు ట్యాబ్‌లను సాధించారని శ్రీచైతన్య స్కూలు డైరెక్టర్ సీమ తెలిపారు. ఐఎన్‌టీఎస్ఓ ప్రకటించిన టాప్ 5 ర్యాంకుల్లో 58శాతం ర్యాంకులను వారు ప్రకటించిన మెడల్స్‌లో 61 శాతం మెడల్స్‌ను కూడా తమ విద్యార్థులే సాధించారని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. దేశవ్యాప్తంగా మరే ఇతర విద్యా సంస్థ ఇంతటి అత్యుత్తమ ఫలితాలు సాధించలేదని, ఈ ఫలితాల ద్వారా భారతదేశంలో శ్రీచైతన్యయే నెంబర్ 1 అని మరో మారు నిరూపించారని ఆమె తెలిపారు. కడప జోన్ నుంచి అత్యధికంగా ముగ్గురు విద్యార్థులు ల్యాప్‌టాప్‌లు గ్రాండ్ ప్రైజ్‌గా సాధించడంతో పాటు 14 మంది విద్యా ర్థులు ట్యాబ్‌లను సాధించారు. 107 మంది విద్యార్థులు టాప్ 5 ర్యాంకులు మరియు 214 మంది విద్యార్థులు మెడల్స్ సాధించారని ఏజీఎం డి.రమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య స్కూలు డైరెక్టర్ సీమ మాట్లాడుతూ ఐఎన్‌టీఎస్ఓ ఫలితాలలో ఇంతటి ఘన విజయం సాధించడానికి శ్రీచైతన్య స్కూలు యొక్క సీఐపీఎల్ ఎం.పీఎల్, ఐకాన్, సీ బ్యాచ్ ఎస్ బ్యాచ్, మెడికాన్ మరియు టెక్నో వంటి పటిష్టమైన అకడమిక్ ప్రోగ్రాంలు, మైక్రో లెవల్ టీచింగ్ సిస్టం, అంకిత భావంతో పనిచేసే అధ్యాపకులు కారణమని ఆమె వివరించారు.

## వైభవంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చిన్నమండెం, మార్చి 29ప్రభాతవార్త:



రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు చిన్నమండెం మండలంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల టిడిపి అధ్యక్షులు నరసింహారెడ్డి ఆధ ్వర్యంలో బుధవారం అంగరంగ వైభవంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు జరుపుకొన్నారు. ఇందులో భాగంగా పార్టీకి సేవ చేసిన పెద్దలను గుర్తించి వారికి శాలువలతో గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో రాజంపేట బిసిసెల్ ప్రధాన కార్యదరి ్శ అలగాని రెడ్డెప్ప, చిన్నమండెం మండల తెలుగు యువత అధ్యక్షులు తౌహీద్ ఖాన్, భాషిత్ ఖాన్, గోపాల్, కొండమూల రామచం ద్ర, రెడ్డివారిపల్లి మల్లు, బాకీ ఉల్లాఖాన్, భాషిత్ ఖాన్, సిరాజ్ అలీఖాన్, షాబు ద్దీన్ ఖాన్, చిన్నకృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఏపిఎండీసీ ఉద్యోగి మృతి

– రూ.10లక్షలు ఆర్థిక సహాయం ప్రకటించిన ఎండీ

ఓబులవారిపల్లె, మార్చి 29, ప్రభాతవార్త:



రైల్వేకోడూరు నియోజ క వర్గంలోని చియ్యవరం గ్రామానికి చెందిన వి.బాలకుమార్(28) రోడ్డు ప్రమా దంలో మృతి చెందడంతో ఏపిఎండీసీ ఎండీ ఆ కుటుం బానికి రూ.10లక్షలు ఆర్థిక సహాయం అందజేసి మాన వత్వాన్ని చాటుకున్నారు. మృతుడు ఏపిఎండీసీ విజయవాడ కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్ తరుపున విధులు నిర్వహించేవాడని మృతుడి తండ్రి రాజకీయంగా మంచి పేరు తెచ్చుకోవడంతో ఏపిఎండీసీ అధికారులతో సాన్నిహిత్యం ఉండేదని మృతుని కుటుంబానికి ఏపిఎండీసీ అధికారులు, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, హెచ్‌ఆర్‌డీ నారాయణరెడ్డి, అకౌంటెంట్ రమణ, లక్ష్మినారాయణ, ఏపిఎం డీసీ అధికారులు, వైసీపీ నాయకులు, దళిత నాయకులు మృతుడి భౌతిక కాయాన్ని సందర్శించి సంతాపం తెలిపి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇలాంటి పరిస్థితి శత్రువులకు కూడా రాకూడదని మంచి భవిష్యత్తు ఉన్న యువకుడు మృతి చెందడం ఆ కుటుంబ సభ్యులను ఓదార్చడం ఎవరితరం కాలేదు. యువకులు రోడ్డును దాటేముందు, అలాగే బైక్‌పై వెల్లే సమయంలో నెమ్మదిగా జాగ్రత్తలు పాటించి వెళ్లాల్సిన అవసరం ఉందని పిల్లల తల్లి దండ్రులు కోరుతున్నారు.ఏ తల్లికి కడుపు కోత రాకూడదని బోరున విలపించారు. చియ్యవరం గ్రామం యువకుని మృతితో శోకసంద్రంలో మునిగిపోయింది. ఆ కుటుంబానికి పార్టీలకతీతంగా వైసీపీ నాయకులు ధ్వజారెడ్డి, సాయి, వ్యవసాయ మండలి జిల్లా ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొని ఆయన భౌతిక కాయాని కి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## వీరబల్లిలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

– ఎన్టీఆర్ చిత్రపటానికి పూజాలాభిషేకం, పాలాభిషేకం

వీరబల్లి, మార్చి 29ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం వీరబల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు ఎం. భానుగోపాల్ రాజు, సీనియర్ నాయకులు రెడ్డెప్పరెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. మొదట బస్టాండ్ కూడలిలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలాభిషేకం, పాలాభిషేకం చేసి కొబ్బరికాయలు కొట్టడం జరిగింది. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు కలిసి సమావేశమై భారీ కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యంగా సీనియర్ నాయకులు రెడ్డెప్పరెడ్డి, మాజీ సర్పంచ్‌లు, నేతి వెంకటరమణ, వెంకటరామరాజు, లక్ష్మయ్యలతో పాటు సీనియర్ నాయకులు నాగసుబ్బయ్యానాయుడు, రామ్మోహన్ రెడ్డి, జయచంద్రారెడ్డి, ఆంజనేయులు రెడ్డి, జగిలి రామచంద్ర, రాయగంగయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు నాగసుబ్బమ్మ, ప్రధాన కార్యదర్శి తోళ్ల సురేంద్ర, బిసి నాయకులు ఆంజనేయులులను దుశ్శాలువులు, పూలమాలతో తదితరులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాస్కర్ రాజు, పార్లమెంట్ విభాగం తెలుగు యువత కార్యదర్శి నేతి రమేష్‌బాబు, మండల ఉపాధ్యక్షులు దుర్గం ఆంజనేయులు, రమణనాయుడు, ఎన్నారై నాయకులు ఆంజనేయులునాయుడు, తెలుగు యువత నాయకులు వెంకటేష్ నాయుడు, వెంకటరమణ నాయుడు, ఎన్టీ. నాగార్జున, తుమ్మల రమేష్, పవన్ కళ్యాణ్, ఆటో శివ, మహేష్, వినయ్, రాజకొండ, మనోహర, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలు

ఎఎస్ఐ శంకర్‌నాయక్

నందలూరు, మార్చి 29 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 15వ తేదీ ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు 29వ తేది వరకు జరిగాయని ఎఎస్ఐ శంకర్‌నాయక్ అన్నారు. పరీక్ష సమయంలో విద్యార్థులు సెంటర్‌కు వెళ్లేందుకు ఆటోలను బస్టాండు నుండి పరీక్ష కేంద్రం వరకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించామని, బుధవారం నాటికి పరీక్షలు ముగిశాయని అన్నారు. అలాగే త్వరలో జరిగే పదో తరగతి పరీక్షలకు కూడా పోలీసు సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేసి ఎక్కడా విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని శంకర్‌నాయక్ అన్నారు.

## వ్యక్తిగత కారణాలే హత్యకు కారణం

– నిందితుడు భరత్‌కుమార్ యాదవ్ అరెస్టు

– బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాం – డీఎస్పీ శ్రీనివాసులు

పులివెందుల, మార్చి 29, ప్రభాతవార్త :



పులివెందుల పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం తుపాకీతో దిలీప్‌కుమార్‌ను భరత్‌కుమార్‌యాదవ్ అనే వ్యక్తి కాల్చి చంపడంతో పాటు దిలీప్ బావ అయిన మహబూబ్‌బాషాను కాల్చిన సంఘటన కేవలం వ్యక్తిగత కారణాలే అని రాజకీయ పార్టీలకు ఎటువంటి సంబంధం లేదని పులివెందుల డీఎస్పీ శ్రీనివాసులు వెల్లడించారు. వేంపల్లెలోని అర్బన్ పోలీసుస్టేషన్ నందు బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో హత్యకేసు నిందితుడు భరత్‌కుమార్ యాదవ్‌ను అరెస్టు చేసి మీడియా ఎదుట హాజరు పరిచి పలు విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ వ్యక్తిగత ఆర్థిక వ్యవహారాల విషయంలోనే వారి మధ్య ఘర్షణ జరిగి భరత్‌కుమార్ యాదవ్ తనకున్న లైసెన్సు తుపాకీతో మూడురౌండ్లు కాల్పులు జరిపినట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. దిలీప్‌కుమార్‌ను మెరుగైన వైద్య చికిత్స కోసం కడపకు తరలిస్తుండగా వేంపల్లెకు చేరుకునే సరికి మృతిచెందాడన్నారు. మరోవ్యక్తి మహబూబ్‌బాషాను చిత్తూరులోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, అతనికి ప్రాణాపాయం లేదన్నారు. మృతుడు దిలీప్‌కుమార్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. భరత్‌కుమార్ యాదవ్ బుధవారం తనకు తానుగా నేరం చేసినట్లు చెప్పి స్టేషన్‌లో లొంగిపోయాడన్నారు. ఇతనిపై సెక్షన్ 307 కింద మర్డర్ కేసు నమోదు చేశామని, కోర్టులో హాజరు పరుస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సంఘటనపై ఇంకా పూర్తిగా విచారణ చేయాల్సి ఉందన్నారు. మృతుని కుటుంబానికి న్యాయం జరిగేలా చట్టపరమైన అన్నిచర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ బాలమద్దిలేటి, వేంపల్లె సీఐ వెంకటేశ్వర్లు, ఇడుపులపాయ సీఐ గోవిందురెడ్డి, ఎస్సైలు చిరంజీవి, హెడ్‌కానిస్టేబుల్ సహదేవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఆణి ముత్యాలుగా తీర్చిదిద్దుతున్న సెయింట్ ఆంటోనీస్ స్కూల్ అభినందనీయం

– ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రారెడ్డి

పోరుమామిళ్ళ రూరల్, మార్చి 29ప్రభాతవార్త:




మారుమూల గ్రామంలో కూడా కార్పొరేట్ స్కూల్‌కు ధీటుగా ఆణిముత్యాలను తీర్చిదిద్దుతున్న సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపల్ సునందరెడ్డి కృషి ఎంతో అభినందనీయమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పోరుమామిళ్ళ సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వీడ్కోలు సభకు ఆయన ముఖ్య అతిథులుగా పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం. రామచంద్రారెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమిషనర్ ఛైర్మెన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, రంగ సముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్ రెడ్డి, ముత్యాల ప్రసాద్, ప్రిన్సిపల్ సునందరెడ్డి, విద్యార్థులు సాదరం గా ఆహ్వానించి వారిని మేమెంటో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరుమామిళ్ళ ప్రాంతంలో కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా గత 20 సంవత్సరాలుగా వైఎస్సార్ జిల్లాలో మొదటి స్థానం సాధిస్తూ వస్తున్నారని విద్యార్థులపై వారికున్న శ్రద్ధ ఎంతటిదో మనకు తెలుస్తుందన్నారు. పిల్లలు బాగా చదివి రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించాలని ఆశించారు. అనంతరం విద్యార్థులుచే సాంస్కృతి కార్యక్రమాలు అందరిని అలరింప చేశాయి. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు

## ఇందిరమ్మను మించిన మెజార్టీతో రాహుల్ ప్రధాని అవుతాడు

– కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు

కడప వైద్యవిభాగం, మార్చి 29, ప్రభాతవార్త:




పార్లమెంటులో రాహుల్ గాంధీపై అనర్హత వేటును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాల చేతులతో బుధవారం కడప నగరంలోని అంబేద్కర్ సర్కిల్లో నిరసన ప్రదర్శన చేశారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటు, ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. కర్ణాటక ఎన్నికల సందర్భంగా మాట్లాడిన రాహుల్ గాంధీ మాటలను గుజరాత్‌లోని కోర్టు ద్వారా రెండు సంవత్సరాల శిక్ష విధించినప్పటికీ వెంటనే రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు అయిందని అప్పీల్‌కు వెళ్లడానికి నెల రోజుల సమయం ఉన్నదని కానీ ఈలోపే పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయడం బీజేపీ కుట్రలో భాగమన్నారు. రాహుల్ గాంధీ దేశానికి ప్రధాని కావాలని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు. పారిపోయిన నీరవ్ మోదీ, లలిత్‌మోదీలను పట్టుకోవాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావుతో పాటు రాష్ట్ర నేతలు నజీర్ అహ్మద్, సత్తార్, వెంకటరమణారెడ్డి, జోడు నాగరాజు, మల్లెం విజయభాస్కర్, షేక్ ఆరీఫుల్లా, అలీఖాన్, కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోర్ల శ్రీనివాసులు, మహిళా అధ్యక్షురాలు శ్యామలాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌గౌడ్, నగర అధ్యక్షురాలు లావణ్య, ఆనంద్, అయ్యవారయ్య, లోకేశ్వరి, కణతల ప్రసాద్, శ్రీరాములు, ఏసయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుల్లో కొనసాగుతున్న వర్గపోరు

పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న ఒకవర్గం

ఆమడ దూరంలో మరోవర్గం

చిట్వేలి, మార్చి 29 ప్రభాతవార్త



ఆంధ్రరాష్ట్ర ప్రజల గుండెచప్పుడు ఆరాధ్యదైవంగా నిలిచిన దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ స్థాపించిన టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు చిట్వేలిలో నాయకుల మధ్య వర్గపోరును ప్రస్ఫుటంగా బహిర్గతం చేశాయి. బుధవారం ఉదయం ఒకవర్గానికి చెందిన నాయకులు మాత్రమే నామ మాత్రంగా సంబరాలు నిర్వహించడం దీనికి నిదర్శనం. ఇటీవల వెలువడిన ఎమ్మెల్సీ ఫలితాలతో టిడిపి పార్టీ తిరిగి గాడిలో పడిందన్న అభిప్రాయం ప్రజల్లో ఉన్నప్పటికి దానిని నీరుగార్చేదిశగా చిట్వేలి మండల నాయకులు అడుగులు వేయడం టిడిపి శ్రేణుల్లో చర్చణీయాంశంగా మారింది. కాగా సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళలో ఇలాంటి వర్గ విభేదాలు పార్టీని వెనక్కు నెట్టుతున్నాయన్న మాటలు ప్రజల్లో లేకపోలేదు. పార్టీ అధ్యక్షులు జరుగుతున్న వర్గపోరును వెంటనే నివారించి నాయకులకు, పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేస్తే తప్ప చిట్వేలి మండలంలో టిడిపి పార్టీలో గాడిలో పడదన్నది వాస్తవం.

## పుల్లంపేటలో ఆసరా సంబరాలు

పుల్లంపేట, మార్చి 29 ప్రభాతవార్త

పుల్లంపేట మండలంలో మూడోవిడత వైఎస్ఆర్ ఆసరా సంబరాలను ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, మండల ఎంపిపి ముద్దా బాబుల్‌రెడ్డిలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మూడోసారి కూడ బటన్ నొక్కి స్వయం సహాయక మహిళలకు 4.19 కోట్ల రూపాయలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పార్టీ నాయకులు గంగిరెడ్డి, తహశిల్దారు నరసింహకుమార్, పుల్లంపేట పంచాయతి సర్పంచ్ శ్రీనివాసులు, ఎస్ఐ సుబ్బారెడ్డి, మండల సమాఖ్య సిబ్బంది, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.